Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 178 విశాఖపట్నం, 26 ఏప్రియల్ 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ప్రజల వద్దకే మెరుగైన వైద్యం : మంత్రి రజని



**అనకాపల్లి(లంకెలపాలెం), (విశాఖ సమాచారమ్):** ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ప్రజలం దరికీ అందుబాటులో ప్రజల వద్దకే మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలు, పట్టణాలలో ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తోందని జిల్లా ఇన్చార్జి ,వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పెద గంట్యాడ మండలం , జీవీఎంసీ ఆరవ జోన్ పరిధి , 77 వ వార్డు, నమ్మిదొడ్డిలో 101.50 లక్షలతో నూతనంగా నిర్మించిన 10 పడకల డాక్టర్ వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి విడదల రజని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస జగన్మోహన్ రెడ్డి గారి చొరవతో రాష్ట్రవ్యాప్తంగా 528 యూ పీ హెచ్ సీ కేంద్రాలను నాడు నేడు ద్వారా 399 కోట్ల ఖర్చుతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. 10,032 పీ హెచ్ సీ లు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంగా, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి మెరుగైన, ఉచితమైన, నాణ్యమైన వైద్య సేవలు ఈ కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. వైద్యంలో మరింత ఆధునికరణంగా ఆరోగ్య కేంద్రాలను , సిబ్బందిని తగిన రీతిలో శిక్షణ ఇచ్చి ప్రజలకు అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు. ప్రతి 30 వేల మంది జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా నాడు - నేడు పథకం ద్వారా పురాతన ఆసుపత్రులు అన్నింటిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు.

ఇందులో భాగంగా నమ్మిదొడ్డి గ్రామంలో ఈ 10 పడకల ఆసుపత్రిని అన్ని రకాల సదుపాయాలు, సేవలతో నిర్మించినటు తెలిపారు. ఈ ఆరోగ్య

(మిగతా 2లో)

## వైఎస్ అవినాష్‌కు దక్కని ఊరట




ఏపీలో తీవ్ర సంచలనం రేపుతున్న మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ .. వేగంగా అడుగులేస్తోంది. దీంతో ఏ క్షణమైనా తనను అరెస్టు చేయొచ్చన్న అనుమానంతో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయన ప్రత్యర్థిగా మారిన పిటిషనర్ సునీతారెడ్డి సుప్రీంకోర్టు గడప తొక్కి తెలంగాణ హైకోర్టు ఆదేశాల్ని నిలిపివేయించారు. ఈ నేపథ్యంలో అవినాష్ అరెస్టుపై సస్పెన్స్ కొనసాగుతోంది.

సోమవారం సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు మంగళవారం వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై

(మిగతా 2లో)

## మౌలిక వసతులతో ఏయూ సుసంపన్నం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మౌలిక వసతులతో సుసంపన్నం చేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో ఏయూలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం ఉదయం మీడియా ప్రతినిధులు స్వయంగా చూపిస్తూ వివరించారు. ఏయూ కన్వెన్షన్ సెంటర్ నుంచి ప్రారంభమైన మీడియా టూర్ సుమారు నాలుగు గంటలపాటు సాగింది. అనంతరం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ సిటిజన్‌గా యువతను తీర్చిదిద్దుతూ, భారత్‌ను విశ్వగురువుగా నిలపడానికి తమవంతు కృషిచేస్తున్నామన్నారు. నూతన విద్యావిధానాన్ని శతశాతం కార్యరూపంలో చూపుతూ విద్యను అందిస్తున్న విధానం వివరించారు. వర్సిటీలో క్రీడ, మౌళిక వసతులు, హాస్టల్స్ నిర్మాణం, స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు.


ఉపాధి అవకాశాలను సృష్టించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఆవిష్కర్తలను తీర్చిదిద్దే విధంగా ఆ హబ్ ఏర్పాటు చేసామన్నారు. ఐదు అంతస్థుల్లో 45 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఆ హబ్‌లో 92 స్టార్టప్ కంపెనీలు పనిచేస్తున్నాయన్నారు.

సిరిపురం వద్ద నిర్మించి ఫార్మహబ్-ఎలిమెంట్ త్వరలో సేవలు ఆరంభిస్తుందన్నారు. దీనిలో నాలుగైదు ఫార్మ పరిశ్రమల భాగస్వామ్యం స్వీకరిస్తామన్నారు. బయలాజికల్ మోనిటరింగ్ అంశంపై పనిచేస్తామన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఫార్మ అనుసంధానంగా

(మిగతా 2లో)

DISTRICT MANAGERS
Visakha Samacharam
Telugu Daily
is looking for dynamic persons
Who can appoint
ADVERTISEMENT FRANCHISES
& STAFF REPORTERS
at all the major cities in combined
VISAKHAPATNAM,
VIZIANAGARAM,
SRIKAKULAM,
EAST and WEST
Godavari Districts.
Salary @ Rs.20,000/-
plus perks.
Call 8247526179.

శ్రీరస్తు
శుభమస్తు
శ్రీరామాయ నమః
పరమ గురువుల దివ్యాశీస్సులతో
అవిఘ్నమస్తు



కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్వానీ దాదాజీ గారు
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె. గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

కోటి హనుమాన్ చాలీసా పారాయణ
మరియు
శ్రీరామకోటి లేఖనయజ్ఞం





బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ
గారి ఆధ్వర్యవములో...



108 మార్లు శ్రీ హనుమాన్ చాలీసా
పఠించు కార్యక్రమంలో
పాల్గొనువారి పేరు:
వయస్సు :
ఫోన్ నెంబరు :
గమనిక : పై వివరములను వాట్సాప్ ద్వారా పంపవలసిన ఫోన్ : 9160885953

శ్రీ కందాళ వేంకట సత్య శ్యామ్,
శ్రీమతి అరుణ గాయత్రి
ఫోన్ : 9160885953
శ్రీరామదూత హనుమాన్ భక్తమండలి
విశాఖపట్టణం - 17

అద్భుతమైన ఆధ్యాత్మిక
కార్యక్రమంలో పాల్గొనండి
తేది : 30-04-2023 ఆదివారం
ఉదయం 8 గంటల నుండి మ. 2 గంటల వరకు
108 మార్లు
శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం



వేదిక : ఎం.వి.భద్రం పార్కు,
డి.ఆర్.డి.ఎ. ఆఫీస్ రోడ్డు, సెక్టార్-6,
ఎం.వి.పి. కోలనీ, విశాఖపట్నం
గమనిక : ఎండవేడి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయబడినవి.
మధ్యాహ్న భోజన ప్రసాదం ఏర్పాటు చేయబడినది.
ఈ కార్యక్రమంలో పాల్గొను ఆసక్తిగలవారు ముందుగా తమ పేరును వివరములను తెలియపరచినచో వారికి సీటు రిజర్వు చేయబడును. మీ వివరములను వాట్సాప్ ద్వారా మాత్రమే 9160885953 నెంబరుకు శుక్రవారం లోగా పంపగలరు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ప్రజల వద్దకే మెరుగైన వైద్యం : మంత్రి రజని

కేంద్రంలో సుమారు 172 రకాల మందులు, ఓపి సేవలు, 63 రకాల రక్త పరీక్షలు , మోతా శిశు సేవలు, ఎన్సీడీ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అదేవిధంగా ఈ-సంజీవిని , ఆయుష్మాన్ భారత్ , టెలి మెడిసిన్ వంటి సేవలు ఉంటాయని అన్నారు. మెడికల్ ఆఫీసర్ తో కలిపి ఏడుగురు సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ పరిసర ప్రాంత ప్రజలందరూ ఆరోగ్య కేంద్రంలో అందించు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

అనంతరం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నమ్మిదొడ్డి యూపీహెచ్సీ కేంద్రం పరిధిలో ఏర్పాటు చేసిన ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ కార్యక్రమాన్ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ ప్రారంభోత్సవంలో కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, అనకాపల్లి ఎంపీ బి సత్యవతి , జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి , పెందుర్తి ఎమ్మెల్యే అదిప్ రాజు, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి , జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జగదీశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### వైఎస్ అవినాష్‌కు దక్కని ఊరట

విచారణ ప్రారభించాల్సి ఉంది. కానీ అలా జరగలేదు. సుప్రీంకోర్టు తీర్పు కాపీ తమకు ఇంకా అందలేని హైకోర్టు ధర్మాసనం తెలిపింది. దీంతో మధ్యాహ్నానికి విచారణను వాయిదా వేసింది. అప్పటికీ తీర్పు కాపీ లభించకపోవడంతో అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ పై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు.. ఈ నెల 25 వరకూ అంటే ఇవాళ్టి వరకూ ఆయన్ను అరెస్టు చేయొద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వుల్ని సునీతారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. హైకోర్టు తీర్పును తప్పుబట్టింది. దీంతో అవినాష్ రెడ్డి అరెస్టు తప్పదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం హైకోర్టులో జరగాల్సిన విచారణ కూడా వాయిదా పడటంతో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయి.

మరోవైపు వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పై విచారణ తెలంగాణ హైకోర్టులో బుధవారం వాయిదా పడటంతో ఆయన పులివెందులకు చేరుకున్నారు. అక్కడ ప్రజాదర్బార్ నిర్వహించారు. అదే సమయంలో సీబీఐ అధికారులు కూడా పులివెందులలోనే మకాం వేశారు.హైకోర్టు ఉత్తర్వులు అనుకూలంగా వస్తే అవినాష్ రెడ్డిని అరెస్టు చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. హైకోర్టు వారికి అనుకూలంగా ఉత్తర్వులు ఇవ్వకపోతే మాత్రం దర్యాప్తులో లీనం కానున్నారు.

### మౌళిక వసతులతో ఏయూ సుసంపన్నం

వందకుపైగా స్టార్టప్‌లు వచ్చే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో ఏయూకు అవసరమైన అతిపెద్ద ఆర్థిక వనరుగా ఎలిమెంట్ నిలుస్తుందన్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థులంతా వీటిని వినియోగించుకోవచ్చునన్నారు. ఎంఎల్ఆర్ విభాగంలో అవంతి ఫౌండేషన్‌తో దాదాపు రూ 12 కోట్ల వ్యయంతో వెట్‌ల్యాబ్, ఇతర మౌళిక వసతులు అభివృద్ధి చేసామని వివరించారు.

ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం వద్ద నూతనంగా నిర్మించిన డిజిటల్ జోన్‌లో 10 స్మార్ట్ క్లాసరూమ్‌లు, సమావేశ మందిరాలు, 650 కంప్యూటర్లతో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించే సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఏర్పాటు చేసిన నాస్కామ్ సెంటర్ పనితీరు, ప్రగతి తెలియజేశారు.

భవిష్యత్‌లో అత్యంత ప్రాచుర్యం పొందే డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేకంగా ఒక అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. డ్రోన్ రూపకల్పన, వినియోగం, తయారీ వంటి అంశాలపై యువతకు ఈ కేంద్రం శిక్షణ అందిస్తుందని, ఏయూ హెలీపాడ్ గ్రౌండ్‌కి చేరువలో దీనిని ఏర్పాటు చేసామన్నారు.

విశ్వవిద్యాలయం కళలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. దీనిలో భాగంగా దాతలు, వర్సిటీ నిధులతో కె.వి గోపాల స్వామి ఆడిటోరియంని పూర్వవైభవం తీసుకువస్తున్న విధానం వివరించారు. ఇంజనీరింగ్ కళాశాలలో అభివృద్ధి చేసిన అంబేద్కర్ ఆడిటోరియం స్వయంగా మీడియా మిత్రులకు చూపించారు. వీటిని నగరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులకు ఉచితంగా అందిస్తామన్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన హాస్టల్స్ నిర్మిస్తున్నామని శివాజిపాలెంలో నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని మీడియాకు చూపించారు. పక్కనే పూర్వవిద్యార్థుల సహకారంతో నిర్మించిన ఆలుమ్ని హాస్టల్ భవనం, రూసా నిధులతో నిర్మించిన మెటా-హెచ్ హాస్టల్, ఫార్మశీ విద్యార్థినులకోసం నిర్మించిన హాస్టల్, ఆధునీకరించిన సమత, మమత న్యాయ కళాశాల హాస్టల్స్, నాగార్జున వసతి గృహం, శాతవాహన హాస్టల్‌లను మీడియాకు చూపించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్న ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ పనితీరును మీడియా ప్రతినిధులకు వివరించారు. ఏయూలో నూతనంగా ముగ్గురు ప్లేస్‌మెంట్ అధికారులను నియమించి, ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. త్వరలో సైన్స్, ఆర్ట్స్, న్యాయ, ఫార్మశీ, ఇంజనీరింగ్ కళాశాలల పరిధిలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో నియామక పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. నాడు-నేడు స్ఫూర్తితో అనేక హాస్టల్ భవనాలను పూర్తిస్థాయిలో ఆధునీకరించడం జరిగిందని వివరించారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఏ ఎల్‌పిజి హాస్టల్ భవనాన్ని సిఎస్ఆర్ నిధులతో నిర్మాణం చేయడం,ప్లేస్‌మెంట్స్ తదితర అంశాలను వివరించారు.

త్వరలో ఏయూ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ పెద్దెత్తున మొక్కలు నాటి, సంరక్షించి, వృక్షాలుగా పెంచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఏయూలో అభివృద్ధిచేసిన నూతన మైదానాలు, వసతులను తెలియజేశారు. సమాజంలో వివిధ రంగాల నిపుణులను ప్రొఫెసర్ ఆన్ ప్రాక్టీస్‌గా ఏయూలో స్వీకరిస్తామన్నారు. ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం బలోపేతం చేయడానికి చేపడుతున్న చర్యలను వివరించారు. ఫుడ్ టెక్నాలజీ ల్యాబ్‌ల ఏర్పాటు చేస్తున్న విధానం వివరించారు. ఏప్రియల్ 26నుంచి ఏయూ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను రెండు వారాలు విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతిని సమాజానికి తెలియజేసే విధంగా మీడియా కృషిచేయాలని వీసీ ప్రసాద రెడ్డి కోరారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణ మోహన్, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య కె.విశ్వేస్వర రావు, ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఏ.కె.ఎం పవార్, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య కె.వెంకట రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతుల హక్కుల చట్టం-2016 పటిష్ట అమలుకు అధికారులు కృషి చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** విభిన్న ప్రతిభావంతుల హక్కుల చట్టం-2016 పటిష్ట అమలుకు రెవెన్యూ, పోలీస్, విభిన్న ప్రతిభావంతులు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, ఐసీడీఎస్ తదితర సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కలెక్టర్ కృతికా శు క్లా.. డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి విభిన్న ప్రతిభావంతుల హక్కుల చట్టం-2016, చట్టం పటిష్ట అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నియమావళి అమలుపై సమన్వయ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల హక్కుల చట్టం-2016లోని సెక్షన్ 72 మేరకు విభిన్న ప్రతిభావంతుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి జిల్లా కలెక్టర్ ఛైర్ పర్సన్‌గా జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలో జిల్లా ఎస్పీ, ఆసుపత్రి సేవల సమన్వయకర్త, డీఆర్‌డీఏ పీడీ, జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్యదర్శి, ఎల్‌డీఎం, మెప్మా పీడీ, ఐసీడీఎస్ పీడీ తదితరులతో పాటు విభిన్న ప్రతిభావంతుల సామాజిక స్థితిగతులు, అభివృద్ధిపై అపార అనుభవమున్న వారిని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కూడా కమిటీలో సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీ ఆర్నెల్లకోసారి సమావేశమై చట్టం అమలు పురోగతిపై సమీక్షించనున్నట్లు వెల్లడించారు. విభిన్న ప్రతిభావంతులపై వివక్ష ఏ రూపంలో ఉన్నా తొలగించాల్సిందేనని.. విభిన్న ప్రతిభావంతుల అర్జీల పరిష్కారానికి ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించాలని ఆదేశించారు. విభిన్న ప్రతిభావంతులకు విద్య, వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. విభిన్న ప్రతిభవంతుల్లో నైపుణ్యాలు పెంపొందించి.. వారు ఉపాధి అవకాశాలు పొందేలా చూడాలన్నారు. క్రీడల దిశగా కూడా విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. కార్యాలయాల్లో విభిన్న ప్రతిభావంతులు పనిచేసేందుకు అనువైన వాతావరణం కల్పించాలన్నారు. పాఠశాలల్లో భవిత కేంద్రాలను పటిష్టం చేసేందుకు కృషిచేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో విభిన్న ప్రతిభావంతులకు అందుబాటులో ఉన్న పథకాలు, కార్యక్రమాలపై అవగాహన పెంపొందించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ కృతికాశుక్లా సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఎంహెచ్‌వో డా. ఆర్.రమేష్, డీసీహెచ్ఎస్ డా. బి.విష్ణువర్ధిని, డీఎస్పీ రాంబాబు, డిప్యూటీ డీఈవో డేనియల్‌రాజు, జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావు, ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ప్రతినిధి ఎస్.అప్పలనాయుడు, మహర్షి సాంబమూర్తి విభిన్న ప్రతిభావంతుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్ హెచ్ఎం ఎం.సుబ్బలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ఈఓగా శిరీష నియామకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా విశాఖపట్నం జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష నియమితులయ్యారు. ఇంతవరకు ఈవోగా పనిచేస్తున్న రమేష్ నాయుడు కృష్ణాజిల్లా తిరుపతమ్మ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బదిలీ అయ్యారు.సహాయ కమిషనర్ బాధ్యతలతో పాటు కనకమహలక్ష్మి ఆలయ ఈఓగా అదనపు బాధ్యతలను శిరీష నిర్వహిస్తారు.గత ఏడాది జూలై 1నుండి ఈ ఏడాది మార్చి 29వరకు ఆమె కనకమహాలక్ష్మి ఆలయ ఈఓగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆలయ ఆదాయం పెంపు, భక్తులకు సౌకర్యాలతో పాటు శ్రీ అమ్మవారి మార్గశిర మహోత్సవాలను అద్భుతంగా నిర్వహించి అందరి ప్రశంసలు చూరగొన్నారు.ముఖ్యంగా శ్రీ అమ్మవారి దత్తత దేవాలయం అంబికా బాగ్ శ్రీ రామచంద్రస్వామి దేవస్థానం వారి అస్తులు అనకాపల్లిలో అన్యాక్రాంతం కాగా వాటిని స్వాధీనం చేసుకొని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఉన్నతాధికారుల ప్రశంసలు చూరగొన్నారు దీంతో శిరీషను అమ్మవారి దేవస్థానం ఈఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్. సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఒకటి రెండు రోజుల్లో శిరీష ఈఓగా భాద్యతలు స్వీకరించనున్నారు.


## గోడ పత్రికలను అతికిస్తే చర్యలు తప్పవు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో అనుమతి లేకుండా విచ్చలవిడిగా గోడ పత్రికలను అతికిస్తే చర్యలు తీసుకుంటామని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ హెచ్చరించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3, 5 జోన్లలోని లలిత కాలనీ, దొండపర్తి, రైల్వే న్యూ కాలనీ, డైమండ్ పార్కు, కంచరపాలెం, జ్ఞానాపురం, తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకటన దారులు నగర గోడలపై విచ్చలవిడిగా గోడ పత్రికలను అతికిస్తే చర్యలు తీసుకుంటామని, గోడ పత్రికలను అతికించే వారిపై నిఘా ఉంచి వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని, ఆయా వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. అలాగే పారిశుధ్య కార్మికులు ఉదయం గం.5.30నిమిషాలకు మస్టర్ అయిన వెంటనే 6.00 గంటలకు విధులలో ఉండాలని, అలాగే "క్లాప్" వాహనాలుతో పాటు ఇతర చెత్తను తరలించే వాహనాలు 6.00గంటల నుండి విధులలో ఉండాలన్నారు.

దుకాణదారులు రాత్రి పూట దుకాణం మూసిన తర్వాత వారి చెత్తను రోడ్లపై వేస్తున్నారని ఇకపై అలా చేయకుండా జివిఎంసి చెత్త తరలించే వాహనానికి అందించేలా అవగాహన కల్పించాలన్నారు. తాటిచెట్ల పాలెం, రైల్వే ఆశీర్వాద్ కమ్యూనిటీ హాలు వద్ద చెత్త అధికంగా కనిపిస్తుందని, మధ్యాహ్నం పారిశుధ్య కార్మికులను ఉపయోగించి శుభ్రం చేయించాలన్నారు. శంకరమఠం, జ్ఞానాపురం, ఎర్నిమాంబ మందిరం, డైమండ్ పార్కు, తదితర ప్రాంతాలలో చెత్త కుప్పలుకుప్పలుగా కనిపిస్తుందని, పారిశుధ్య కార్మికులచే యుద్ధ ప్రాతిపదికన చెత్తకుప్పలు తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టరు ను ఆదేశించారు.

## తెలుగు కథా రచయిత కాకాని చక్రపాణి జయంతి (ఏప్రిల్ 26)



కాకాని చక్రపాణి తెలుగు కథా రచయిత. మానవ జీవన సంఘర్షణలను, అక్రోశాలను, అత్మీయతానుబంధాలను హృద్యమైన శైలిలో రూపుదిద్దగల శిల్పి అయన. వీరు దాదాపు పన్నెండు నవలలు, ఎన్నో కథలు లెక్కకు మించిన అనువాదాలు, వ్యాసాలు ప్రకటించారు.

కాకాని చక్రపాణి గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో 1942, ఏప్రిల్ 26వ తేదీన శ్రీరాములు, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు వీరు మంగళగిరి సి.కె.ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం ముగించి, ఉన్నత విద్యను గుంటూరులో కొనసాగించారు. 1966లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇరువురు కుమారులు. 1993లో భార్య మరణించగా 1999లో పునర్వివాహం చేసుకున్నారు. 1970లో ఇంటి నుండి తిరుపతికి 600 కి.మీ.ల దూరం కాలినడకన ప్రయాణం చేయడం వీరి జీవితంలో ముఖ్య ఘట్టం. వీరు హైదరాబాద్లో ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాలలో 1974 నుండి 2000 వరకు 37 సంవత్సరాలు ఆంగ్లభాషా బోధకులుగా పనిచేసి పదవీవిరమణ చేశారు. ఆంగ్ల బోధన వీరి వృత్తి తెలుగు సాహిత్యం పట్ల ఆసక్తి వీరి వ్యావృత్తి మనిషి మృదుభాషి. తను విభేదించే విషయంలో సైతం ఎదుటివారిని నొప్పించని తత్త్వం వీరిది. స్నేహితులతో కబుర్లంటే ఇష్టపడతారు. తెలుగు నవలా సాహిత్యంపై సోమర్సెట్ మామ్ ప్రభావం అన్న అంశంపై పరిశోధన చేసి పిహెచ్.డి పట్టం పొందారు.

డా. కాకాని చక్రపాణి ఎన్నో నవలలు, వందలాది కథలు విమర్శ వ్యాసాలు రచించారు. కథలు, నవలలు, చరిత్ర గ్రంథాలు, ఇంగ్లీషు నుండి తెలుగులోకి, తెలుగు నుండి ఇంగ్లీషులోకి అనువదించారు. తమ పరిశోధనలో భాగంగా మామ్ రాసిన అఫ్ హ్యూమన్ బాండేజ్ నవలను అనువదించారు. ఇటీవలే ద్రావిడ విశ్వవిద్యాలయం కోసం రాజశేఖర చరిత్ర, మైదానం, చివరకు మిగిలేది, అల్పజీవి నవలలను ఫోర్ క్లాసిక్స్ అఫ్ తెలుగు ఫిక్షన్ పేరిట ఆంగ్లంలోకి అనువదించారు. కొంచెం హాస్యం, కొంచెం వ్యంగ్యం, బోలెడంత వాస్తవికత, మానవతావాదంతో కూడుకొని ఉంటాయి ఆయన సృజనాత్మకత రచనలు. ఆంధ్రభూమి దినపత్రికలో చాలా సంవత్సారాలు "కథలు - కాకరకాయలు" అనే శీర్షిక నిర్వహించారు

కాకాని నాలుగు కథా సంపుటాలను ప్రచురించారు. అవి "థ్రిల్లింత", "నివురు", "పతితపావని", "మనిషి". అందులో ఒకదానికి డాక్టర్ కేతు విశ్వనాథరెడ్డి ముందుమాట రాస్తూ 'చిత్తవృత్తుల్ని ఆడించే శక్తుల్ని ఈ రచయిత తన కథల్లో ఒక అన్వేషకుడిగా పట్టుకో డానికి ప్రయత్నించాడు. మనిషిని మనిషిగా, ఒక సామాజిక సాంస్కృతిక మూర్త పదార్థంగా పరిశీలించాడు. మనుష్యులు కోల్పోతున్న ఆపేక్షలను గుర్తించాడు. పోగొట్టుకుంటున్న విలువల్ని చర్చించాడు' అంటారు. అసలు మనిషికి స్వేచ్ఛ వున్నదా, వుంటే ఆ మేరకు ఏ వ్యక్తి అయి నా జీవించగలడా, ఆ గీతలు గీచే సమాజ ప్రభావం ఎలాం టిది అన్న అతి గహనమైన విషయాన్ని చక్కటి శిల్పంతో దిద్దిన కథ 'నిస్వార్థం'. మెరుపు తీగలాటి వివేకవతి అయిన భార్య వుండి కూడా వీధుల వెంబడి కుక్కల్లాగా తిరిగే భర్తను, సంయమనం నిండిన ఛీత్కారంతో చిత్రించింది 'చుక్కల్లో చంద్రుడు' కథ. 'మరమరాలు బఠాణీలు అందులో సామ్యవాదం 'లోని నారాయణరావు, 'రెండు ముఖాల చంద్రుడు' లోని రామచంద్రం, 'మహా పర్వతంగా మరుగుజ్జు'లోని రామం నేటి కాలంలోని పురుషకు సంస్కారానికి ప్రతినిధులు. స్త్రీ పురుష సంబంధాలను వేర్వేరు కోణాలనుండి 'భార్యంటే', 'తాకట్టు', 'ఛీ! ఏం మగాడు' కథలు పరిశీలించగా 'పద్మావతీ చరణ చారణ చక్రవర్తి' మనసుకు శరీరానికి మధ్యగల శక్తివంతమైన సం బంధాన్ని చిత్రీకరిస్తుంది. ఆయన రచనలో వ్యక్తీకరించిన కొన్ని యదార్థ వాదాలు ఇలా వుంటాయి. .

వీరు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తమ 75వ యేట 2017, జనవరి 2వ తేదీన హైదరాబాద్ లోని తమ స్వగృహంలో మరణించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.


పంచాంగం

బుధవారం 26-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

తిథి : శు. షష్ఠి ఉ. 10.55
నక్షత్రం : పునర్వసు పూర్తి
వర్జ్యం : సా. 05.23 ల 07.09





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


### మంచినీటి బోర్లకు విధులు కేటాయించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కశింకోట లో త్రాగునీటి కొరకు మంచినీటి బోర్లను ఏర్పాటు చేసేందుకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి నిధులను మంజూరు చేశారు . శారదా నది బ్రిడ్జి వద్ద అసంపూర్తిగా ఉన్న నిర్మాణాన్ని పరిశీలించడం కూడా జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయ రజిని ,వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి , ఎంపీటీసీ యల్లపు లక్ష్మి పెంటకోట సూరిబాబు, భీశెట్టి పార్వతి, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖ ఉక్కును ఆదుకోవాలి : మంత్రి రాజశేఖర్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రభుత్వ రంగంలోనే ఉంచుతామని ప్రకటించి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశే ఖర్ అన్నారు. ప్లాంట్లో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈవోఐలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చినప్పటికి పాల్గొనకపోవ డం సరికాదన్నారు. స్టీల్ ప్లాంట్కు ఆర్థికంగా ప్రోత్సాహం అందించి ప్రభుత్వ ప్రాజెక్టులకు స్టీల్ప్లాంట్ ఉక్కును వినియోగించాలన్నారు. ప్లాంట్ను నిర్వీర్యం చేసేందుకు కుట్రను త్రిప్పికొట్టేందుకు ఐక్య ఉద్యమాలతో పోరాటాలను మరింత ఉధ్రితం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరు కొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బీఎన్. రాజు, మొల్లి ఈశ్వర రావు, కొమ్ము ప్రసాద్, ప్రభాకర్రెడ్డి, జీవీ.సుబ్బయ్య, బీటీ. జగదీష్, ఆకుల నూక రాజు, డి.మోహన్, సుదర్శన్ రావు, పోతయ్యరెడ్డి, గంగవరం గోపి, ఆర్.జగదీష్కు మార్ ఇతరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 26-04-2023

# ఆదర్శం

చాలా విషయాలను ఒక వయసు వచ్చాక మనం వదిలేయాలి!

అవును....

"చలం" (గుడిపాటి వెంకటాచలం), గాయని వాణీ జయరామ్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గార్లను ఆదర్శంగా పెట్టుకోవాలి.

చలంగారు తానూ, తన స్నేహితుడూ ముచ్చటించుకుంటూ ఉండగా పిల్లలు వాళ్ళ ఇంట్లోని వంటపాత్రలతో ఆడుకుంటూ ధ్వనులు చేస్తుండగా స్నేహితుడా పిల్లలను వారించాడు.

అప్పుడు చలం "మనకు మన ముచ్చట్లు ఎంత ముఖ్యమో, ఆ పిల్లలకు వాళ్ల ఆటా అంతే ముఖ్యం. వయసులో పెద్దవాళ్లమైనంత మాత్రాన వాళ్ల ఆటలను ఆపెయ్యమనడానికి మనకు హక్కెక్కడిదీ ?" అన్నారు. ఇలాంటి ఉన్నతాలోచనా పథాన్ని అలవరచుకునే ప్రయత్నంలో కొంత విజయం సాధించాలి.

వాణీ జయరామ్ గారు చిన్న పిల్లలను సైతం "మీరు" అనే సంబోధిస్తారు. ప్రయత్నించినా ఆ తత్త్వం అబ్బడంలేదు.

ఎస్పీ బాలు గారు శబరిమలకు డోలీలో వెళ్ళిన సందర్భంలో డోలీ మోసినవాళ్ళ కాళ్ళకు మోకరిల్లారు. అది వాళ్ళ వృత్తికావచ్చుగాక. వాళ్ళు ఆ పనిచేసినందుకు డబ్బులిస్తుండ వచ్చు గాక. వాళ్ళే లేకపోతే మనవద్ద డబ్బులుండీ లాభమేమిటి ?

మనమెలాగూ ఎస్పీలాగా పాదాభివందనం చేసేంత గొప్పవాళ్లం కాలేం. కనీసం "థాంక్స్" చెప్పొచ్చు కదా.

కాగా ఒక సందర్భంలో "మన శరీరంలో తగినంత శక్తి ఉండగా ఇతరులకు డబ్బులిచ్చే అయినా బ్యాగులు మోయించొద్దు" అనీ "ఎవరిచేతనైతే నీ లగేజీని మోయిస్తావో వాళ్ళ పదింతల లగేజీని వచ్చే జన్మలో నీవు మోయకతప్పదు" అన్నారు శ్రీకంచి కామకోటి పీఠాధిపతి స్వామి గారు. చాలామటుకు దీనికీ కట్టుబడి ఉండే ప్రయత్నము చేయాలి.

మనం చాలా విషయాలను పట్టుకోవటం కష్టం కానీ వదిలేయడంలో బాధ ఏమిటీ ?

ఏం వదిలివేయాలో చూద్దాం :

"అమ్మాయీ గ్యాసు కట్టేసావా !!

గీజర్ ఆఫ్ చేసావా ??

ఏ.సి ఆన్ లో ఉన్నట్లుంది..

పాలు ఫ్రిజ్ లో పెట్టావా ??

లాంటి ఎంక్వయిరీలు వదిలేద్దాం.

"మా కొడుకూ, కోడలూ పట్టించుకోరు" అంటూ తామేదో పర్వతాలను మోస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ తమ పరువు తామే తీసుకుంటున్న తలిదండ్రులున్నారు.

వాళ్ళ హయాంలో వాళ్ళిష్టం..

కష్టనష్టాలు కూడా వాళ్ళవే !!

ఎవరితో ఏపనీ చేయించుకోకుండా, 'ప్రతీపనీ' "మన పనే" అనుకుంటే ఎంత ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండగలమో కదా !

"నా అభిప్రాయం ఏమిటంటే" అని అనటం తగ్గించి.. నీ ఇష్టం, నువ్వు చెప్పు" అని వాళ్ళ ఇష్టాయిష్టాలతో వాళ్ళని బ్రతకనిస్తే గృహమే ఔతుంది కదా స్వర్గసీమ.

'నాకూ తెలుసు'తో పాటు "నాకు మాత్రమే తెలుసు" అనే ఆలోచనను తగ్గించుకుని, వాళ్ళకి చాలా విషయాలు, టెక్నాలజీ 'నాకంటే ఎక్కువ తెలుసు' కదా అనే నిజాన్ని ఒప్పేసుకుంటే చాలు.

మన పిల్లలకోసం వచ్చేవారితో మనం మితంగా మాట్లాడాలి. "వాళ్ళు మనకోసం రాలేదు" అని గుర్తుంచుకుని కాసేపు కర్టెసీకి మాట్లాడి లేచి మన గదిలోకి మనం వెళ్ళిపోగలగాలి.

పెద్దవారిని పలకరించే మర్యాదతో ఎవరైనా సహజంగా అడుగుతారు "ఆరోగ్యం బాగుంది కదా" అని. దయచేసి వెంటనే అతిగా స్పందించవద్దు. మన బి.పి, దిషుగర్.., కీళ్ళనొప్పులు, దినిద్ర పట్టకపోవటం.., నీరసం అంత రసవత్తరమైన విషయాలుకావు కదా. "బాబోయ్ ! ఎందుకు అడిగామా" అనే పశ్చాత్తాపం వారికి కలిగించవద్దు.

కాలం మారింది, మారుతున్నది శరవేగంగా.. టెక్నాలజీ అన్నింటా చోటు చేసుకుంటున్నది. విమానంలో ప్రయాణించే వారికి ఎర్రబస్సులో సీటెలా పట్టుకోవాలో మనం చెబితే ఏం ప్రయోజనం ??

పెద్దతనంలో మన పరువును కాపాడుకోవటం పూర్తిగా... పూర్తిగా మన చేతుల్లోనే ఉందని ఘంటాపథంగా చెప్పగలను.

అనవసరవిషయాల్లో జోక్యం చేసుకోకుండా మితభాషిగావుంటూ మన ఆర్థిక స్వాతంత్ర్యం కోల్పోకుండా, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, జిహ్వాచాపల్యం తగ్గించుకుని.. అన్నింటికంటే ముఖ్యమైన విషయం "నన్ను ఎవరూ గౌరవించటంలేదు" అనే ఆత్మన్యూనతాభావం దరికి చేరకుండా జాగ్రత్తపడాలి.

భావం, బంధాలు, అంత తేలికగా తగ్గించుకోలేము.. కనీసం కొన్ని విషయాలను వదిలివేద్దాం.

ప్రతీ విషయాన్నీ పాజిటివ్ గా చూడాలి. ఉద్యోగానికి పరిగెత్తాలనే హడావిడి లేదు. మొత్తం సంసారాన్ని లాగే బాధ్యతా లేదు. పిల్లలకి సహకరిస్తున్నామనే తృప్తి ఉండనే ఉంది.

హాయిగా పూజలు చేసుకోవచ్చు. భగవద్గీత, భాగవతం చదువుకోవచ్చు. పుణ్యమూ, పురుషార్థమూ కూడా సిద్ధిస్తాయి.

# హిందూ ధర్మాన్ని సంస్కృతిని కాపాడడం మన బాధ్యత



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ రామాలయంలో సమరసిత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ ఆదిశంకరాచార్య మద్వాచార్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మ ప్రచారకు వెన్నల అప్పలనాయుడు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా హిందూ ధర్మాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చిన అటువంటి ఆదిశంకరాచార్య గురించి తెలుసుకోవడం ధర్మాన్ని ఒక తాటిపై నిలబెట్టడం తన వంటి మహానుభావులు మన భారతదేశంలో పుట్టి అటువంటి ఆదర్శ పురుషులు గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరు సమాజానికి ఎంతో కొంత సమయాన్ని ఇవ్వాలని హిందూ ధర్మాన్ని మన సంస్కృతిని రక్షించడం మన బాధ్యత అని గుర్తు చేశారు. మాధ్వాచార్యులు కూడా అంటరానితనాన్ని పారదోలి అందరూ సమానమే అటువంటి సూత్రాన్ని ప్రవేశపెట్టిన మధ్వాచార్యులు మనలో ఎటువంటి బాగా అభిప్రాయం లేకుండా మన వంతు సహాయంగా సమాజానికి ఎంతో కొంత సమయాన్ని ఇచ్చి మన హిందూ ధర్మాన్ని సంస్కృతిని నిలబెట్టాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు రెడ్డి రవణమ్మ, సిద్దినాథ్ భద్రావతి, కూండ్రపు లక్ష్మి, పార్వతి, నూకాలమ్మ, మండల సభ్యులు వానపల్లి అప్పలరాజు, గ్రామం సహకన్వీనర్ పరవాడ లోవరాజు, బి గంగరాజు, పరవాడ మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన : కార్పొరేటర్ కెల్లా సునీత



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు, రామకృష్ణాపురం గ్రామంలో మంగళవారం సీసీ రోడ్లు శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఆమె చేతులు మీదుగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో 13వ వార్డు అధ్యక్షులు కెల్లా సత్యనారాయణ, కాంట్రాక్టర్ వరమరాజు , రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు, కమిటీ సభ్యులు కాకర గోవిందు, నల్ల సింహాచలం,నల్ల వీరబాబు, కాండ్రేగుల వెంకటేశ్వరరావు, లింగాల వెంకట శ్రీధర్, ఈరి నాగరాజు, రొట్ట సోమ కాంత్ రంజిత్, షేక్ అబ్దుల్లా , చీకటి శ్రీను, నందిక సత్యనారాయణ, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, రామకృష్ణాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయండి



గాజువాక, (విశాఖ సమాచారమ్): కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేటి సాయంత్రం 4 గంటలకు కూర్మన్నపాలెం ఆర్చి వద్ద జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి అని స్టీల్ సిఐటియు అధ్యక్షులు జె అయోధ్యరామ్, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ పిలుపునిచ్చారు. సిపిఐ, సిపిఎం ప్రచార భేరీలో భాగంగా మంగళవారం కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ 2021 జనవరి 27న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100% వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా గడచిన ఎనిమిది వందల రోజులుగా రిలే నిరాహార దీక్షలతో ప్రతిఘటిస్తున్నామని తెలియపరిచారు. కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని ఏమి పట్టించుకోకుండా అమ్మకానికి మొగ్గుచూపడం చూపడం తీవ్ర అభ్యంతరకమని అన్నారు. ఈ కర్మాగారం కోసం ఈ ప్రాంతంలో భూములు దారా దత్తం చేసిన నిర్వాసితులకు ఉపాధి కల్పించవలసిన బాధ్యతనుండి ప్రభుత్వం తప్పుకోవడం అన్యాయమని మండిపడ్డారు. నేటికీ సుమారు 5000 ఉద్యోగాలు కర్మాగారంలో కాళీ ఉన్న ప్రభుత్వం దీనిపై అలసత్వం వహిస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ఉద్యమంలో భాగంగా 26న జరిగే బహిరంగ సభ ద్వారా ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తారని సూచించారు. దీనిలో సిపిఎం పొలెట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ఈ సభలో పాల్గొని ప్రసంగించినట్లు తెలియపరిచారు. ఈ సభను జయప్రదం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో విశాఖ స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయిలో ఉత్పత్తిని చేయలేకపోతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం ప్లాంట్ ఉత్పత్తులకు అవసరమైన ముడి పదార్థాలను ఇవ్వడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. స్టీల్ ప్లాంట్ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని దీనికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వామపక్ష పార్టీలు ప్రజా ఉద్యమాలలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి, యు. రామస్వామి, ఏఐటియుసి ఉపాధ్యక్షులు జె రామకృష్ణ, సిఐటియు నాయకులు వి ప్రసాద్, సిపిఐ నాయకులు తాండ్ర కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్ షెల్టర్ కొరకు స్థల పరిశీలన చేస్తున్న నగర మేయర్



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డు, బి ఆర్ టి ఎస్ రోడ్డు, పెదగదిలి లో బస్టాప్ లేకపోవడంతో స్థానికుల ఇబ్బందులును గుర్తించిన నగర మేయర్ నూతన బస్సు షెల్టర్ ను నిర్మించేందుకు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పెద్దగదిలో మంగళవారం స్థల పరిశీలన చేశారు.

పెద్ద గదిలి నందు బస్ స్టాప్ లేనందున ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ముఖ్యంగా స్కూల్ పిల్లలు, మహిళలు బస్సులు కొరకు ఎండ, వానల్లో నిరీక్షించవలసిన సందర్భాలు స్వయంగా చూసి కొరకు బస్ స్టాప్ నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మేయర్ తెలిపారు.

# ప్రైవేట్ స్కూళ్ల రికగ్నైజేషన్ కాలపరిమితి పెంపుపై "అపుస్మా" హర్షం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ప్రైవేట్ పాఠశాలల రికగ్నిజేషన్ కాల పరిమితిని మూడేళ్ల నుండి నుండి ఎనిమిది సంవత్సరాలకి పెంపుదల చేయడం హర్షణీ యమని "అపుస్మా" రాష్ట్ర చీఫ్ మెంటార్ ఎ.కృష్ణారెడ్డి, రాష్ట్ర కోశాధికారి ఎం.వి.రావు, రాష్ట్ర ఐటీ విభాగం చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టరు ఖాశీం అన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక అయ్యన్న స్కూల్లో విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కల్పలతరెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రశేఖరరెడ్డి విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రికగ్నిజేషన్ కాల పరిమితిని పెంచారన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్ సురేష్ కుమార్ కు కృష్ణారెడ్డి, ఎం.వి.రావు, డాక్టరు ఖాశీం, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు డాక్టరు శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం.వి.సత్య నారాయణ, కోశాధికారి శేషగిరిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# శిష్టకరణాల సంఘం బలోపేతం చేయాలి



గాజువాక, (విశాఖ సమాచారమ్): సంఘం బలోపేతానికి మరింత కృషి శిష్టకరణాలు అసోసియేషన్ మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరి సహ కారంతో ముందుకు సాగుతున్నా మని జిల్లా శిష్టకరణాల అసోసియేషన్ కార్యద ర్శి మంత్రి నరసింహమూర్తి అన్నారు. సంతమామిడి తోట కూర్మన్న పాలెం శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘంలో సభ్యులకు సేవలందించేందుకు సంఘం అన్ని వేళల ముందుంటుందన్నారు. ఎంతో మంది వివిధ రంగాల్లో నిష్ణాతులు ఉన్నారని, వీరి సేవలను మన సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఓబీసీ సాధించేందుకు చేస్తున్న కృషికి సహకారం అందిస్తు న్నామన్నారు. కూర్మన్నపాలెం శాఖ సేవలు ఇతర సంఘాలకు ఆదర్శనీయమ న్నారు. ఈ సందర్భంగా గాజువాక బార్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన బీవీఎం. కృష్ణను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డి. సత్యారావు, అధ్యక్షుడు పీఎస్వీఎన్. గోపాల్, ప్రతినిధులు డబ్బీరు గురునాధ రావు, గర్భం నాగేశ్వరరావు, మంత్రి నగేష్, బాబు పట్నాయక్, శివాజీ, టిఎస్సార్ పట్నాయక్, ఎంపీ.జనార్ధన్, మౌళి, పీవీ.నగేష్, కిషోర్, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఏపీ జేఏసీ అమరావతీ రాష్ట నాయకత్వం పిలుపు మేరకు అనకాపల్లి జిల్లా జేఏసీ అమరావతి యూనిట్ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్విహించడం అయినది.

ఈ ధర్నా కార్యక్రమం నకు ఏపీ జేఏసీ అమరావతీ అనకాపల్లి జిల్లా యూనిట్ ఛైర్మన్ సింగంపల్లి వాసు , సెక్రెటరీ డి. లోవరజు, ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షుడు పీ.రత్నం, కార్యదర్శి వై. శ్రీరామమూర్తి, కేజీబీవీ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్ బి టి ఎస్ దేవి, ఏపీ వర్క్స్ అర్ట్స్ పీ. ఇ.టి సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా కార్యదర్శి డి.ఎస్. మూర్తి , హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఎస్.నాని, ఏపీ. లేబర్ డిపార్ట్మెంట్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రభాకరరావు, ఏఐటియుసి జిల్లా ఇంఛార్జి కొన లక్ష్మణ్, రాష్ట్ర కౌన్సెల్ మెంబర్ ఎల్.వి.రమణ సిఐటియు జిల్లా అధ్యక్షుడు అర్.సాంబశివరావు, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ వి.వి.శ్రీనివాసరావు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ నుండి వి.దేవి వర ప్రసాద్, ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ నుండి కే. అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జీవిత పరిస్థితి కన్నా సామన్య ప్రజల పరిస్థితి బాగుందని. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, వారికీ రెగ్యులర్ ఉద్యోగస్తులు తో సమానంగా జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, తక్షణం వారి సీనియారిటీ అర్హతను బట్టి వారి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలని, వారికి జీతాలు సకాలంలో చెల్లించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయాలని ఆయన కోరారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. ధర్నా లో 200 మందికి పైగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్ని ధర్నాను జయప్రదం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఏపీ జేఏసీ అమరావతి యొక్క డిమాండ్లను వెంటనే తీర్చాలి అని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ లో ఇంత శాంతియుతంగా ఉండదని ఇప్పటికే ఉద్యోగులు జీతాలు టైమ్ కి జీతాలు పడక ఉద్యోగులను రుణగ్రస్తులను చేసిందని ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చులకన భావం తో చూడటం మానుకోవాలి అని డిమాండ్ చేశారు.శింగంపల్లి వాసు. ఏపీజేఏసీ అమరావతి. అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు.

# మూడు జిల్లాల ఎస్సీ సెల్ వైసీపీ ఇన్చార్జిగా అల్లంపల్లి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు, ఆరిలోవ ప్రాంతానికి చెందిన అల్లంపల్లి రాజ బాబును వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల జోన్లు యస్.సి సెల్ ఇన్చార్జిగా నియమితులయ్యారు. మంగళవారం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో రాజబాబుకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను మూడు జిల్లాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఆవిర్భావానికి ముందు ఓదార్పు యాత్ర నుంచి పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు అంకిత భావంతో పనిచేసిన నాయకుడు రాజబాబు అని, ఆయన్ని ప్రాంతీయ సమన్వయకర్తగా నియమిం చటం అభినందనీయమని తెలిపారు.

ఈ సందర్భంగా రాజ బాబు మాట్లాడుతూ విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఎస్ సి విభాగం ఇంచార్జిగా నియమించినందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి , తి. తి. దే. చైర్మన్, రీజినల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి కి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు , మంత్రి బోత్స సత్యనారయణ , మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజిని ,మంత్రి మెరుగు నాగార్జున , విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి . సత్యనారాయణ , జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు, పంచకర్ల రమేశ్ బాబు , మాజీ మంత్రి భీమిలి శాసన సభ్యులు అవంతి శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వి ఎం ఆర్ డి ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, శాసన మండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ , వరుదు కల్యాణి , మేయర్, గొలగాని హరి వెంకటకుమారి శ్రీనివాస్ , అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు శాసన సభ్యులు విప్ కరణం దర్మశ్రీ విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు చిన్న శ్రీను పార్లమెంట్ సభ్యులకు, శాసన సభ్యులకు, సమన్వయకర్తలకు, పార్టీ పెద్దలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ జాన్ వెస్లీ, డిప్యూటి ఫ్లోర్ లీడర్ కంపా హనోక్, పార్టీ అదనపు కార్యదర్శి పేర్ల విజయ చంద్ర, కృష్ణ రాజు , జోన్లు ఇన్ చార్జ్ మారుతి ప్రసాద్, జిల్లా అనుబంధ విభాగాలు అధ్యక్షులు అడ్డాల కృపా రాణి , మాన్యాల శ్రీనివాస్, బొండా ఉమా మహేశ్వ రావు , వానపల్లి ఈశ్వర్ రావు , అప్పన , రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రనాథ్ , పిళ్ళ జోషిల, పతివాడ వెంకట లక్షి , వనం వర లక్ష్మి , షికన్, పార్టీ నాయుకులు, సత్యాల సాగరిక, మజ్జి జ్యోతి , చొక్కోర శేఖర్, ప్రేమ , రామ రావు , విక్టర్, బాల రాజు , కర్రి శ్రీను , కనతిదాస్ , వెంకట, రుద్రా రాజు , శ్రీనివాస్ రెడ్డి , రామేశ , ధన , బంగారమ్మ , వెంకట లక్ష్మి , పార్వతి తదితరాలు పాల్గొన్నారు.

# 90 శాతానికి పైగా హామీలు నెరవేర్చాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలు అట్టడుగు వర్గాల ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన వల్లూరు, గొర్లివానిపాలెం గ్రామాలలో పాల్గొన్నారు. ప్రభుత్వ మంజూరు చేసిన వివిధ పథకాలను లబ్ధిదారులకు అందజేయడంతో పాటు, అవి అందుతున్న తీరును కూడా ఆయన తెలుసుకున్నారు. గ్రామాలలో ఏ చిన్న సమస్య కూడా లేకుండా చూడాలన్న సంకల్పంతో ఆయన ముందుకు సాగారు. ఈ సందర్భంగా విధి దీపాలు, కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని అమర్నాధుని కోరగా వెంటనే ఆ శాఖ అధికారులను పిలిపించి, త్వరగా ఆయా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకరిద్దరు ఇళ్ల స్థలాలు, పింఛన్లు కావాలని కోరగా జూన్ నెలలో మంజూరు చేస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా గొర్లివానిపాలెం స్మశాన వాటికలో విద్యుత్ సదుపాయం కల్పించాలని స్థానికులు మంత్రి అమర్నాథ్ కు వారం రోజులు కిందట విజ్ఞప్తి చేశారు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి దీనికి సంబంధించి ఆయన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే అధికారులు స్పందించి స్మశాన వాటికలోనూ, అక్కడికి వెళ్లే మార్గంలో 16 విద్యుత్ స్తంభాలను కొత్తగా ఏర్పాటు చేసి, సోమవారం నుంచి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవడం గమనార్హం. సత్వర చర్యలు తీసుకున్న అధికారులను మంత్రి అమర్నాథ్ అభినందించారు.

ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ, ఎన్ని సమస్యలు ఎదురైనా సంక్షేమ పథకాల అమలు విషయంలో వెనుకడుగు వేయకుండా జగన్మోహన్ రెడ్డి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారు కాబట్టే గత ప్రభుత్వాలు సాధించలేనంత ప్రజా మన్నను వైసిపి ప్రభుత్వం దక్కించుకుందని అన్నారు. సంక్షేమ పథకాలను నిర్విరామంగా ప్రజలకు అందించడాన్ని ప్రతిపక్షాలు తప్పు పడుతున్నాయి., అంటే పేద ప్రజల పట్ల వారికున్న కపట ప్రేమ అర్థమవుతుందని మంత్రి అమర్నాథ్ అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 90 శాతానికి పైగా అమలుచేసి జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సృష్టించారని ఆయన చెప్పారు. ఎవరెన్ని వ్యాఖ్యలు చేసినా, కుట్రలు పన్నినా జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే ఉంటారని అమర్నాథ్ స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అరటి తోట వల్ల అధిక దిగుబడి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో తోట పంటలో అధిక దిగుబడి ఆదాయాన్ని పొందవచ్చునన్న నమ్మకంతో మండలంలో పొన్నవోలు గ్రామానికి చెందిన గంటా శివ 50 సెంట్లు భూమిలో అరటి తోట సాగు చేస్తున్నాడు. అయితే ఈ 50 సెంట్ల భూమిలో 600 అరటి మొక్కలను వేయడం జరిగింది . వీటిని మొక్కకు మొక్కకు ఉండవలసిన దూరాన్ని అలాగే చెరకు తోట దిమ్మలను ఏ విధంగా తయారు చేస్తామో అదేవిధంగా దిమ్మలను వేయడం జరుగుతుంది. అయితే ఈ పంటను నవంబరు, డిసెంబరు మాసాలలో వేసుకోవడం వలన మేలు జరుగుతుందని రైతు తెలియపరుస్తున్నాడు. ఈ పంట సుమారు 6 నెలల్లో ఫల సాయం వచ్చి అధిక ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు .ఈ పంటకు పెట్టుబడి సుమారు 60 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ పంట ద్వారా మనకు వచ్చే ఆదాయం 600 మొక్కలకు 600 గెలలకు గాను గెల ఒక్కరికి 300 రూపాయలు చొప్పున 1,80,000 ఆదాయాన్ని పొందవచ్చునని ఆయన తెలిపారు. అందులో పెట్టిన పెట్టుబడి 60 వేల రూపాయలు పోను నికర ఆదాయం 1,20,000 రూపాయల వరకు పొందవచ్చునని ఆయన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. అయితే చిన్న పిల్లల సేవ వలే చాలా జాగ్రత్తగా ప్రతిరోజు చూసుకోవలసిన అవసరం ఉంటుందని, అలాగే వర్షాలకు, ఈదురు గాలులకు ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసి ఉంటుందని తెలిపారు. ఇటువంటి పంటల పైన వ్యవసాయ శాఖ , అర్థికల్చర్, కృషి విజ్ఞాన శాఖ అధికారులు సంయుక్తంగా రైతులకు తక్కువ టైములో ఎక్కువ ఆదాయాన్నిచ్చే పంటల పైన ఆసక్తి కలిగించే విధంగా రైతులను చైతన్యపరిస్తే అధిక దిగుబడిని సాధించడంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

# నేడు ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ ఫలితాలు బుధవారం విడుదల చేయనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శేషగిరిరావు తెలిపారు. ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడలో సాయంత్రం 5గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీలో ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ కలిపి మొత్తం రెగ్యులర్ విద్యార్థులు 9,20,552 మంది, ఒకేషనల్ విద్యార్థులు 83,749 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఏపీ ఇంటర్ ఫలితాలను bie.ap.gov.in వెబ్‌సైట్‌తో తెలుసుకోవచ్చు.

# బాల్య వివాహాలు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయాలి




**విజయనగరం:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఎక్కడైనా ఎవ్వరైనా బాల్య వివాహాలు చేసిన యెడల వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు.ఈ రోజు విజయనగరం నగరపాలక కార్యాలయం లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్య వివాహాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు ను ఐ సి డి ఎస్ సి డి పి ఓ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో బాల్యవివాహాలు మీద ప్రజా ప్రతినిదులు,అధికారులు, మహిళా పోలీస్ సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలుతో బాల్యవివాహాలు నిర్మూలన కోసము సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ వివాహ వయసు పాటించేలా చర్యలు చేపట్టాలని వివాహ వయసు పాటించడం ద్వారా మహిళలు విద్యాపరంగా, ఆరోగ్య పరంగా అభివృద్ధి చెందడంతో పాటు కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని అన్నారు. బాలికలు18 సంవత్సరాల లోపు వివాహం చేసుకోవడం అబార్షన్లు జరగడం గానీ పుట్టిన పిల్లలు అంగవైకల్యంతో పుట్టడం కానీ జరుగుతుందన్నారు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అందరూ సహాయ సహకారాలు అధికారులకి అందించాలని కలిసికట్టుగా పనిచేస్తే బాల్య వివాహాలను అరికట్టడంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవకాశం ఉంటుందన్నారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ హిమబిందు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం వలన ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులు గురవుతారని అందువలన తల్లితండ్రులు ఆలోచించి తమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకుండా ఉండాలన్నారు. ఒకటో పట్టణ సిఐ బెండు వెంకట్రావు మాట్లాడుతూ ఆడపిల్లలు పట్లే కాదు ముఖ్యంగా మగ పిల్లల పట్ల కూడా తల్లిదండ్రులు అప్రమత్తమై ఉండి వాళ్ళు చేస్తున్న పనులను ఎప్పటికప్పుడు గమనించి ఎక్కడికి వెళ్తున్నారు అని ఎప్పటికప్పుడు అడగవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆయన అన్నారు. సిడిపిఓ ప్రసన్న మాట్లాడుతూ బడి మానేసే పిల్లలను క్షేత్రస్థాయిలో గుర్తించి తిరిగి స్కూల్లో జాయిన్ చేసే విధంగా సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి తల్లితండ్రులకు పిల్లలకు బాల్య వివాహాల పై అవగాహన కల్పించి బాల్యవివాహాలు చేయాలన్న ఆలోచన తుడిచి పెట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు . అంగన్వాడీకార్యకర్తలు, మహిళా పోలీసులు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి, కార్పొరేటర్లు సిడిపిఓ విజయ్ కుమారి డిసిపిఓ సత్యనారాయణ సూపర్ వైజర్లు మహిళ సంరక్షకులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలన అందరి కర్తవ్యం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మలేరియా వ్యాప్తికి కారణమైన దోమలు లేకుండా చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. హేమంత్ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఆయన జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. దోమలు పెరగడానికి కారణం మురికి కుంటలు, ఇళ్లలో నీరు నిల్వ ఉంచడమేనని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం కాలువల్లో మందులు చల్లడం, ఫాగింగ్, వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని చెప్పారు. వైద్య ఆరోగ్య, మున్సిపల్ శాఖలకు అందరూ సహకరించాలన్నారు. దోమల వల్లనే మలేరియా డెంగ్యూ మొదలైన వ్యాధులు వ్యాపిస్తాయని చెప్పారు. ర్యాలీ ఎన్టీఆర్ స్టేడియం నుంచి బయలుదేరి నెహ్రూ చౌక్ బాలాజీ రావు మార్కెట్ మీదుగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం కు చేరుకున్నది. ఈ ర్యాలీలో అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శారదాబాయి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు, మలేరియా శాఖ, జీవీఎంసీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## Hospitals in Visakhapatnam (Vizag)

**Hospital & Address with Phone Numbers**

**King George Hospital:**
Maharanipeta, Visakhapatnam – 530002, Tel: 0891-2564893

**Govt. Victoria Hospital:**
Chengalarao peta, Visakhapatnam. Tel: 0891-2562637

**Apollo Hospitals:**
Waltair Main Road Ram Nagar, Visakhapatnam – 530002. Tel: 0891 272 7272

**Abhaya Hospital:**
KGH Down, Visakhapatnam -2. Tel: 0891-2703444, 2703555

**A N Beach Hospital:**
#15-9-13/24, Krishna Nagar Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 326 8080, 0891 326 3339, 9849447777

**Anupama Surgical & Children Hospital:**
Dwaraka Nagar 3rd Lane, Visakhapatnam – 530016. Tel: 0891-666 2122, 274 8811, 9848193004

**Aditya Multicare Hospital:**
#18-1-33, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-256 6664, 9542220555, 9949877717

**Apoorva Hospital:**
#50-17-62, Rajendra Nagar, Seethammapeta, Visakhapatnam.
Tel: 0891-2747436, 2701258

**Bharathi Hospital:**
#14-24-1, Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 252 6500, 7093772862

**CARE Hospitals:**
Ramnagar Main road, Visakhapatnam – 530002. Tel: 0891 304 1444

**Manipal Hospital Vishakhapatnam:**
#15-2-8 / A, Near Century Club Maharanipeta, Visakhapatnam – 530002.

**OMNI RK Super Specialty Hospital:**
Opp: Lions Club, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam – 530002.
Tel: 0891 308 0300

**Padmasri Hospital:**
#49-48-16 / 5, NH- 5, Akkayyapalem, Visakhapatnam – 530016.
Tel: 0891 273 4747, 656 4747

**Seven Hills Hospital:**
Rockdale Layout, Waltair Main Road, Visakhapatnam – 530002.
Tel: 0891 667 7777, 9393110402

**Samudra Hospitals:**
Andhra Bank, KGH Down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-253 3955, 9492533955, 9848133660

**Sraddha Hospital:**
#14-37-45, Near Collector Office Jn., Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-279 7878, 271 6868

**Suraksha Health Park :**
#38-40-42 / 2, 104, Main Road, Marripalem, Visakhapatnam – 530018.
Tel: 0891 664 6666, 669 7777, 9295062622, 9295062636

**Vizag Hospital & Cancer Research Centre:**
MVP Sector- 7, P. No: 1, Visakhapatnam – 530017.
Tel: 0891 255 1811, 255 3212

**Kala Hospitals :**
Beside BVK Degree College Lane, Dwaraka Nagar, Visakhapatnam – 530016.
Tel: 0891 276 4748, 9849123546

**Kanaka Durga Nursing Home:**
#15-6-10A, Near Zillaparishaid, Visakhapatnam -2. Tel: 0891- 5567201, 2569865, 2566932

**Sagara Durga Hospital:**
#15-13-6, Krishna Nagar, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-252 6833

**Dr. Mangamma Hospital :**
#17-1-17, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-272 0077, 0891-272 0088, 8019131694

**Indus Hospitals :**
KGH down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 250 8881, 9848724365, 9948724365

**Mahatma Gandhi Cancer Hospital and Research :**
MVP Colony , Visakhapatnam – 530017.
Tel: 0891 287 8787

**Queens NRI Hospital :**
#50-53-14, Near Gurudwar Rd, Seethammadhara, Visakhapatnam – 530013.
Tel: 0891-282 7777

**Lazarus Hospitals :**
Waltair Main Rd, Opp: Vasan Eye Care, Ram Nagar, Visakhapatnam – 530002
Tel: 0891-2780780, 0891-278 4784

**Icon Krishi Hospitals:**
Near Bharat Heavy Plate & Vessels Ltd. Sheela Nagar, Visakhapatnam – 530012.
Tel: 8885542944, 8885542955, 8885542977

**MGR Hospitals:**
#8-4-32, Doctor's Colony Pedawaltair, Visakhapatnam – 530017.
Tel: 0891 275 5908, 9573247590

**R K Hospital:**
#26-16-7, Gajuwaka, Visakhapatnam – 530026. Tel: 9348423777

**Vivekananda Hospital:**
# 49-9-24 Akkayyapalem, Visakhapatnam – 530016. Tel: 0891 274 8353,
0891-275 0654

**Nikitha Hospital:**
Seethammadhara Junction, Visakhapatnam – 530013. Tel: 0891-250 1501,
271 9797, 271 9696

**Vaishnavi Hospital:**
2nd Lane, Collectorate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 252 6896, 395 4185, 9848191332

**Lata Hospitals :**
Gajuwaka, Visakhapatnam – 530026.
Tel: 0891-251 1351

Subham Prema Hospital:
#9-1-227, Opp: Ramatalkies Cinema Hall Jn., Visakhapatnam – 530003.
Tel: 0891-666 6655

**Pallavi Hospital:**
Maharanipeta, Visakhapatnam. Tel: 0891-2567735, 2567736

## 79 వ వార్డు స్మశాన వాటికలో చేతి పంపు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనివాస్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** 79 వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం స్మశాన వాటికలో నూతనంగా నిర్మించిన బోరు (చేతి పంపు) ను మంగళవారం కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే కర్రీ వారి వీధిలో డ్రైనేజీ పనులను, శివాలయం జంక్షన్ వద్ద హైమాక్స్ రింగు లైటు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మచ్చా శివకుమార్, నాయకులు పిల్ల నూకరాజు బోండా రామానాయుడు, కర్ణం అప్పారావు, మజ్జి శ్రీనివాస్ , పిల్ల మధు, జాజుల చిన్న, జాజుల జనార్ధన్. రామకృష్ణ , మచ్చ కుమార్ పిల్లా సతీష్, ఎర్ర కోటేశ్వరరావు , చేసెట్టి సత్యరావు, ఆళ్ల సూర్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పశు వైద్య శస్త్ర చికిత్స కునిగా జాతీయ అవార్డు అందుకున్న డాక్టర్ తలాటం సురేష్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఈనెల 22న చతిస్గడ్ రాష్ట్రంలో దుర్గ్ నగరంలో 19వ ఇండియన్ సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ కనైన్ ప్రాక్టీస్ మహాసభ నందు పశు వైద్య శస్త్ర చికిత్స విభాగంలో కాకినాడకు చెందిన పశు వైద్యులు డాక్టర్ తలాటం సురేష్ కు జాతీయస్థాయిలో ఉత్తమ పశు వైద్య శస్త్ర చికిత్స కునిగా కామదేను వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దక్షింకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వచ్చినది. ప్రస్తుతం డాక్టర్ టీవీ సురేష్ కుమార్ వెటర్నరీ డిస్పెన్సరీ కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామం నందు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా కాకినాడ శ్రీ వాస్ పెట్ క్లినిక్ నందు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈయన 1998 తిరుపతి పశు వైద్య విశ్వవిద్యాలయంలో బీవీ ఎస్ సి అండ్ ఏ ఎం నందు డిగ్రీ పొంది, 2000లో బెంగళూరు పశువైద్య కళాశాలలో సర్జరీ విభాగంలో డిగ్రీ పొందారు. డాక్టర్ తలాటం సురేష్ కు జాతి స్థాయిలో ఈ అవార్డు రెండవది, గతంలో అమృత్ సర్ లో 2019 లో జరిగిన పశు వైద్య సదస్సు నందు ఉత్తమ క్లినిషన్ గా అవార్డు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ టీవీ సురేష్ మాట్లాడుతూ ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను, అకుంఠిత దీక్షను పెంచిందని అన్నారు.

# ఉచిత ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సదుపాయం ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ప్రజలందరికీ గ్రామస్థాయిలోనే ఉచిత వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సదుపాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందని కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమార్ వరహాలు తెలిపారు. మండలంలో కవగుంట గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ మెడికల్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 60 మంది రోగులకు డాక్టర్ శ్రావ్య వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఎంపీ యూపీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని పలువురు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యం గ్రామస్థాయిలో పేద ప్రజలందరికీ క్వాలిఫైడ్ ఎంబిబిఎస్ డాక్టర్ ద్వారా వైద్యం అందించడం ఎంతో మేలు జరుగుతుందన్నారు. 104 వాహనంతో పాటు రావికమతం పి హెచ్ సి వైద్య సిబ్బంది గ్రామానికి చేరుకొని గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికీ ఉచితంగా వైద్యం అందించడం ఎంతో గొప్ప విశేషం గా భావిస్తున్నామన్నారు .అలాగే వైద్య శిబిరం వద్దకు రావటానికి అవకాశం లేనటువంటి రోగులకు కూడా వారి ఇంటికి వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకొని వైద్య పరీక్షలు చేసి మందులు అందించడం కూడా జరుగుతుందన్నారు. ప్రభుత్వం చాలా దూర దృష్టితో ఆలోచన చేసి గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న పేద ప్రజలందరికీ గ్రామస్థాయిలోనే నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దీంతో అనేకమంది రోగులకు మేలు జరుగుతుందని తెలిపారు .ఇటువంటి పథకం కానీ ఇటువంటి కాన్సెప్ట్ కానీ ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. సచివాలయం పరిధిలో నెలకు రెండు మార్లు నిర్వహించే ఈ శిబిరాన్ని కొమరిలో ఒక శిబిరం, కవగుంటలో ఒక శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .అయితే సచివాలయానికి కవగుంట గ్రామపంచాయతీ సుమారు మూడు కిలోమీటర్లు మేర దూరం కావడంతో గ్రామ ప్రజలు అంత దూరం వెళ్ళటానికి పడుతున్న ఇబ్బందులను గమనించి తాను అధికారుల దృష్టికి, అలాగే మా చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకువెళ్లి మా కవగుంట గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించగా వెంటనే స్పందించిన శాసనసభ్యులు కవగుంట గ్రామానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. తద్వారా గ్రామ ప్రజలందరికీ వైద్య పరంగా ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కుమారి, ఏఎన్ఎం వరలక్ష్మి ,ఆశ రాము తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అప్పుల మయం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిస్తే జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అప్పుల మయంఅయ్యిందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. టీడీపీ అధికారంలోకి రాగానే వైకాపా తొలగించిన పింఛన్లను పునరుద్ధరిస్తాం అనీ హామీ ఇచ్చారు.వైకాపా పార్టీకి చెందిన 4వ వార్డు మెంబర్ తెరపల్లి అప్పారావు టీడీపీలోకి చేరగా ఆయనను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం కశింకోట మండలం, చింతలపాలెంగ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా పాల్గొన్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గంలోని 6వేల మంది పింఛన్లను అన్యాయంగా తొలగించారని ఆరోపించారు.ఒక పక్క జగన్ మోహన్ రెడ్డి కరెంట్ రేట్లను 7సార్లు పెంచి మళ్ళీ కరెంట్ బిల్లు ఎక్కువుగా వచ్చిందని పింఛన్లను తొలగించడం దుర్మార్గం అని అన్నారు.అంతకుముందు ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైకాపా నిరంకుశ పాలనపై కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, గొంతిన శ్రీనివాసరావు, సిద్ధి రెడ్డి శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, మాజీ సర్పంచ్ కర్రి దుర్గి నాయుడు, ఆనాల తాతినాయుడు, జెర్రీ పోతుల నూకినాయుడు, గ్రామ కమిటీ అద్యక్షుడు కోనా రమణా, బోని గణేష్, శ్రీను, నానాజీ, నైనం శెట్టి రమణా రావు, రమేష్, సత్తిబాబు, కసిరెడ్డి సత్యనారాయణ, టీడీపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉత్తర కోస్తా జిల్లాలకు వ్యవసాయ పరిశోధనలు పెరగాలి




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** స్థానిక అంబేద్కర్ కళావేదికలో రెండో రోజు కార్యక్రమం పలు పంటల్లో నాలుగు జిల్లాల్లో చేయవలసిన పరిశోధనల గురించి గుంటూరు ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్ ప్రశాంతి మొదటిగా చర్చను ప్రధాన శాస్త్రవేత్తలు చెరకు, మెట్ట వ్యవసాయం, యాంత్రికరణ, ఉద్యాన పంటలు, మరియు ఏరువాక, కృషి విజ్ఞాన కేంద్ర అధిపతులతో విస్తరణ అంశాలు చర్చించారు .ఇందులో భాగంగా రానున్న తొలికరిలో వారిలో అధునాతన రకాలు %మీఖ-1239, మీఖ%-1318 లతో పాటు నేరుగా విత్తేవరి విధానంలో యంత్రాలు లభ్యత ఫెర్టి కం సీడ్డిల్ లు నాలుగు జిల్లాలలో పెరగాలన్నారు. వరిలో పొటాషియం వాడకము, జీవన ఎరువులు వాడకంతో పాటు చిరుధాన్యాలలో ప్రాసెసింగ్ యూనిట్లు పెరగాలని, పప్పు జాతి పంటలలో కొత్త రకాలు ఎల్ జి జి 574, ఎల్ జి జి 607 మరియు జి బి జి 884 మరియు జి బి జి-1 లాం పరిశోధన స్థానం రకాలను వాడాలన్నారు. నువ్వులలో నీటిని అందించే పద్ధతిలో స్ప్రింక్లర్లు వాడకంపై (సూక్ష్మ నీటి సాగుపై) పరిశోధనలు జరగాలన్నారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల బెట్ట పరిస్థితులకు తగ్గ రకాలను తొలకరి ఆరుతడి పంటల్లో ఎంచుకోవాలన్నారు. రానున్న తొ లకరిలో అనుకున్న స్థాయి కన్నా వర్షపాతం తక్కువగా ఉంటుందని తదనగుణంగా మామిడి, జీడి మామిడిలో ఎరువులు వేత వెయ్యడంలో ప్రతి చెట్టుకు జీడి మామిడిలో 500 గ్రాములు యూరియా, ఒక కిలో సూపర్ పాస్ఫేట్ మరియు 750 గ్రాముల వరకు పొటాష్ ఇచ్చేఎరువులు అలా నే కొబ్బరి చెట్టుకు ఒక్కంటికి ఒక కిలో యూరియా, 2 కిలోలు సూపర్ పాస్ఫేట్ మరియు రెండున్నర కిలోల పొటాషియం వర్షాధారంగా వర్షాకాలం మొదలు లో ఓసారి మరియు చివర్లలో వేయాలన్నారు. చెరుకులో మంచి బెల్లం దిగుబడికి 2009%రూ%252 రకం వాడాలన్నారు.

విస్తరణ సంచాలకులు డాక్టర్ ఏ సుబ్బిరామిరెడ్డి గారు మాట్లాడుతూ వరి మాగాని మొక్కజొన్నలో డీఏపీ మరియు యూరియా కలిపిన ద్రావణం మొదల్లో పాయటం చేయాలన్నారు. ఉత్పాదికత పెరిగి ఖర్చులు తగ్గే విధానాల్లో మొక్కజొన్న సాగు గాని వేరుశెనగ సాగు గాని చేయాలన్నారు. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ పి వి కే జగన్నాధరావు గారు ఉత్పత్తి, దిగుబడులు మరియు రాబడులకు, విలువ ఉత్పత్తి చేయుట నకు, చిరుధాన్యాలకి మరియు చెరకు పంటల్లో చాలా అవసరం అని అంటూ వీలైతే ఎక్కువ సంఖ్యలో శిక్షణ కార్యక్రమాలు రైతాంగానికి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ గారు చెప్పినట్లు చేస్తూ తద్వారా అదనపు ఆదాయం, ఉప ఉత్పత్తులను తయారు చేయడంతో రానున్న 2023-24 సంవత్సరంలో అన్ని వ్యవసాయ ఇంజనీరింగ్ పరిశోధనలు ఉంటాయి అన్నారు .కార్యక్రమం లో నాలుగు జిల్లాల శాస్త్రవేత్తలు, జిల్లా అధికారులు మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ట్రైబల్ యూనివర్శిటీ లో కెపాసిటీ బిల్డింగ్ సెమినార్

**విజయనగరం:** కొండకరకాం వద్ద నున్న ట్రైబల్ యూనివర్సిటీ లో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ మరియు జాతీయ మహిళా కమిషన్ సంయుక్తంగా కెపాసిటీ బిల్డింగ్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ పై సెమినార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయం నుండి సమాచారం అందింది. ఈ నెల 26 న ట్రైబల్ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఉదయం 9.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ వాసిరెడ్డి పద్మావతి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ సెమినార్ లో ప్రధానంగా డిజిటల్ లిటరసీ, పెర్సొనల్ కెపాసిటీ బిల్డింగ్, కెరీర్ స్కిల్ అనే అంశాల పై అవగాహనా తరగతులు నిర్వహిస్తారు.

# వేసవి దాహార్తిని తీర్చుకునేందుకు ఇంట్లోనే తయారుచేసుకునే హెల్తీ ఎనర్జీ డ్రింక్



ఎండాకాలం ఇప్పుడిప్పుడే మొదలవుతోంది. ఆదిలోనే సూర్యుడు తన ప్రకాశాన్ని చూపిస్తున్నాడు. ఈ వేసవిలో వాతావరణంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నందున, శరీరంలో అలసట పెరుగుతుంది. అలసట, చెమటలు పట్టడం, తలతిరగడం వంటివి సాధారణ సమస్యలతో శరీరం ఎండకు భయపడుతుంది. అందుకే వేసవిలో వీలైనంత ఎక్కువ నీరు తాగడం మంచిది. నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు మరియు ఆరోగ్యానికి మంచిది.

మన శరీరాన్ని సరిగ్గా హైడ్రేట్ చేయడం చాలా అవసరం. మరియు ఈ రోజుల్లో వేడిలో ఏదైనా చల్లగా త్రాగాలని కోరుకోవడం సాధారణం. కానీ కార్బోనేటేడ్ డ్రింక్స్ మరియు ప్యాక్ చేసిన జ్యూస్‌ల వినియోగం ఆరోగ్యాన్ని మరింత దిగజార్చుతుంది. మీరు ఇప్పటికే బరువు తగ్గించే డైట్‌లో ఉన్నట్లయితే, మీరు ఈ రకమైన జ్యూస్‌లకు వీలైనంత దూరంగా ఉండాలి.

ఎక్కువ చక్కెర మరియు కార్బోహైడ్రేట్లు మీ ఫిట్‌నెస్ లక్ష్యాలకు ఆటంకం కలిగిస్తాయి. కాబట్టి ఈ వేసవి కాలంలో మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి మీరు ఆరోగ్యకరమైన సహజ పానీయాలను తీసుకోవాలి. అటువంటి పానీయాల జాబితా ఇక్కడ ఉంది. వీటిని ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు.

మసాలా మజ్జిగ సాధారణంగా అందరి ఇళ్లలో పెరుగు, మజ్జిగ వంటివి తయారుచేస్తారు. పెరుగు కొందరికి అలర్జీ అయినప్పటికీ, మజ్జిగ శరీరానికి అనుకూలంగా ఉంటుంది. మజ్జిగను అలాగే తాగకుండా, కొద్దిగా పచ్చిమిర్చి, అల్లం, ఉప్పు వేసి మసాలా మజ్జిగ చేసి తాగితే వేడి తగ్గి జీర్ణశక్తి పెరుగుతుంది.

మంచినీరు ఎండాకాలంలో చల్లగా పిలిచే మంచినీరు శరీరానికి ఎంతో చల్లదనాన్నిస్తుంది. ఫ్రిజ్‌లో మంచినీళ్లు చల్లగా మార్చి అలాగే తాగవచ్చు. మంచినీరు అంతర్గత ఆరోగ్యానికే కాకుండా బాహ్య ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కాబట్టి వేసవిలో క్రమం తప్పకుండా మంచినీరు తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. అంతేకాకుండా శరీర బలం కూడా పెరుగుతుంది.

చెరకు రసం చెరకు రసం అనేక ఆరోగ్య సమస్యలకు చక్కటి పరిష్కారం. ఇది మన శరీరానికి ఎనర్జీ డ్రింక్ లా పనిచేస్తుంది. వేసవిలో శరీరం నిస్తేజంగా ఉండకుండా చేస్తుంది మరియు శక్తిని పెంచుతుంది. పుదీనా ఆకులతో కలిపి తాగితే ఇంకా మంచిది.

నిమ్మరసం ఎవరికి తెలియదు? ప్రతి ఇంట్లో నిమ్మరసం తయారుచేస్తారు. ఈ నిమ్మరసం తయారు చేయడం మరియు త్రాగడం సులభం. నిమ్మరసంలో మిరియాల పొడి, పంచదార లేదా ఉప్పు కలిపి తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. నిమ్మరసం పైత్యం వంటి సమస్యలకు కూడా మందు.


పుచ్చకాయ రసం వేసవిలో పుష్కలంగా లభించే పండ్లలో పుచ్చకాయ ఒకటి. దానితో జ్యూస్ తయారు చేసి అందులో కొంచెం పంచదార, ఉప్పు వేసి తాగితే శరీరానికి ఉపశమనం కలుగుతుంది. ఇది శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది. అంతే కాదు డీహైడ్రేషన్‌ను నివారించి శరీరాన్ని తాజాగా ఉంచుతుంది.

మామిడి రసం వేసవిలో మామిడికాయలకు కొరత ఉండదు. మామిడికాయ రసం తాగడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అదేవిధంగా మామిడికాయ రసంలో పుదీనా, కొద్దిగా బెల్లం కలిపి జ్యూస్ సిద్ధం చేసుకుని తాగాలి. ఇది శరీరంలో శక్తిని పెంచుతుంది.

జల్జీర రసం జీలకర్ర, నీళ్లతో చేసిన జల్జీర రసం నోరూరిస్తుంది. ఇది శరీరానికి చాలా చల్లదనాన్ని ఇస్తుంది. జీలకర్రను వేయించి పొడి చేసి డబ్బాలో నిల్వ చేసుకుంటే జల్జీర రసం తరచుగా తయారు చేసి తాగవచ్చు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ జల్జీరా జ్యూస్ చాలా మంచిది.

బెల్ సిరప్ వేసవిలో శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు బెల్ సిరప్ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. ఇందులో ఫైబర్, విటమిన్లు మరియు ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బామ్‌లో థయామిన్ మరియు రిబోఫ్లావిన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. కాబట్టి బెల్ సిరప్ తాగడం వల్ల పేగులు ఆరోగ్యంగా ఉంటాయి మరియు అన్ని రకాల కిడ్నీ సమస్యలను దూరం చేస్తుంది.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు వీటిని తింటే కిడ్నీలు పాడవుతాయి



మధుమేహం మరియు మూత్రపిండ వ్యాధికి సంబంధం ఉందని మీకు తెలుసా? మధుమేహం ఉన్న ముగ్గురిలో ఒకరికి కిడ్నీ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మూత్రపిండాల వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచే అతి పెద్ద కారకాల్లో మధుమేహం ఒకటిగా పరిగణించబడుతుంది. కాలక్రమేణా, అధిక రక్త చక్కెర మూత్రపిండాలలోని రక్త నాళాలను దెబ్బతీస్తుంది. ఫలితంగా కిడ్నీలు దెబ్బతింటాయి.

మీ మూత్రపిండాలు మీ శరీరం నుండి వ్యర్థాలు మరియు అదనపు ద్రవాలను తొలగిస్తాయి. అవి దెబ్బతిన్నప్పుడు, ఈ వ్యర్థాలు పేరుకుపోతాయి మరియు చివరికి మీ శరీరంలోని ఇతర అవయవాలకు హాని కలిగిస్తాయి. దీనిని డయాబెటిక్ కిడ్నీ వ్యాధి అని కూడా అంటారు. మీరు దీర్ఘకాలిక మూత్ర పిండ వ్యాధి మరియు మధుమేహంతో జీవిస్తున్నట్లయితే, కొన్ని ఆహారాలు తినడం సవాలుగా ఉంటుంది.

సోడియం అధికంగా ఉండే ఆహారాలు సోడియం ద్రవ సమతుల్యతను నియంత్రిస్తుంది మరియు సరైన రక్తపోటు మరియు వాల్యూమ్‌ను నిర్వహించే ఖనిజం. మీ ఆహారంలో సోడియం యొక్క ప్రధాన మూలం ఉప్పు. సోడియం ఒక ముఖ్యమైన ఖనిజం అయినప్పటికీ, దానిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ శరీరంలో అదనపు ద్రవం చేరడం జరుగుతుంది, దీనిని ఎడెమా అని కూడా పిలుస్తారు.

చాలా ప్రోటీన్ ఆరోగ్యకరమైన ప్రోటీన్ తీసుకోవడం మీ ఆహారంలో ముఖ్యమైన భాగం. ఆరోగ్యకరమైన ప్రోటీన్లలో మాంసం, చేపలు, పౌల్ట్రీ, గుడ్లు మరియు పాలు ఉన్నాయి. బీన్స్, కాయధాన్యాలు, గింజలు మరియు విత్తనాలతో సహా ప్రోటీన్ యొక్క ఆరోగ్యకరమైన మొక్కల మూలాలు కూడా ఉన్నాయి. లీన్, ఆరోగ్యకరమైన ప్రోటీన్లను తీసుకోవడం సరైన పోషకాహారానికి కీలకం, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని అతిగా తినకుండా ఉండటం ముఖ్యం, ఎందుకంటే ఇది మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది.

కొన్ని మూలికా సప్లిమెంట్లు మరియు విటమిన్లు ఏదైనా సప్లిమెంట్లను తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం, ప్రత్యేకించి మీరు దీర్ఘకాలిక అనారోగ్యంతో జీవిస్తున్నట్లయితే. మీరు డయాబెటిక్ కిడ్నీ వ్యాధితో జీవిస్తున్నట్లయితే కొన్ని రకాల హెర్బల్ సప్లిమెంట్లు మరియు విటమిన్లు తీసుకోవడం సిఫారసు చేయబడలేదు. విటమిన్లు A, E మరియు K DKD ఉన్నవారిలో పరిమితంగా ఉండాలి ఎందుకంటే ఈ విటమిన్లు మూత్రపిండాలు పేరుకుపోతాయి మరియు దెబ్బతింటాయి.

పొటాషియం అనేది మీ శరీరంలో ద్రవ సమతుల్యత, కండరాల సంకోచాలను నియంత్రించడం మరియు స్ట్రోక్ లేదా అధిక రక్తపోటు వంటి కొన్ని పరిస్థితుల నుండి మిమ్మల్ని రక్షించడం వంటి అనేక ముఖ్యమైన పాత్రలను పోషిస్తున్న ఒక ముఖ్యమైన ఖనిజం. నారింజ, అరటిపండ్లు, కొబ్బరి పాలు/నీళ్లు, ఎండిన పండ్లు, బంగాళదుంపలు మరియు ఆకుకూరలు వంటి పొటాషియం కలిగిన అనేక ఆరోగ్యకరమైన ఆహారాలు ఉన్నాయి.

భాస్వరం మీ శరీరం ఎముకలు మరియు దంతాలను నిర్మించడంలో సహాయపడే ముఖ్యమైన ఖనిజం. అదనంగా, ఇది కణాలు మరియు కణజాలాల పెరుగుదల మరియు మరమ్మత్తు కోసం ప్రోటీన్లను తయారు చేయడంలో సహాయపడుతుంది. భాస్వరం అధికంగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారాలలో పెరుగు మరియు పాల ఉత్పత్తులు, జంతు ప్రోటీన్లు, ఎండిన బీన్స్, చిక్కుళ్ళు మరియు గింజలు ఉన్నాయి. ట్రాన్స్ ఫ్యాట్ సాధారణంగా, మీరు మీ ఆహారం నుండి ట్రాన్స్ ఫ్యాట్ లేదా చెడు కొవ్వును తగ్గించడానికి ప్రయత్నించాలి. ట్రాన్స్ ఫ్యాట్, ప్రత్యేకించి, డయాబెటిక్ కిడ్నీ వ్యాధితో బాధపడే వ్యక్తులకు హానికరం ఎందుకంటే ఇది అడ్డుపడే రక్తనాళాలు మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. సాల్మన్, అవకాడో, ఆలివ్ ఆయిల్ మరియు నట్స్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు చాలా అవసరం అయినప్పటికీ, అవి ట్రాన్స్ ఫ్యాట్ వలె హానికరం కాదు. ఫ్రైడ్ ఫుడ్స్ మరియు పిజ్జా వంటి ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి.

మద్యం వినియోగం తగ్గించండి మీరు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో జీవిస్తున్నట్లయితే, మీ మద్యపానాన్ని రోజుకు సిఫార్సు చేసిన మొత్తానికి పరిమితం చేయాలని సిఫార్సు చేయబడింది. మితమైన మద్యపానం 21 ఏళ్ల మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలకు రోజుకు ఒక పానీయం మరియు పురుషులకు రోజుకు రెండు పానీయాలు అని పేర్కొంది.

# చక్కెరతో అనేక రోగాలు!




అనేక ఆరోగ్య సమస్యలకు చక్కెరనే కారణం. బరువు పెరగడం, స్థూలకాయం, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్.. ఇలా చక్కెర తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. చర్మ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రతికూలంగా ప్రభావితం చేసే మహమ్మారి చక్కెరను తినడాన్ని నియంత్రించడం చాలా ముఖ్యం.

శుద్ధి చేసిన తెల్లని చక్కెర వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు. ఆరోగ్యంగా, ఫిట్ గా ఉండాలంటే షుగర్ తీసుకోవడాన్ని తగ్గించాలి. రోజువారీ ఆహారం నుండి చక్కెరను ఎలా తగ్గించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

1. సంపూర్ణ ఆహారాలు తినాలి: పండ్లు, కూరగాయల్లో సహజ చక్కెర ఉంటుంది. ఈ నేచురల్ షుగర్స్ ను సులభంగా జీర్ణం చేసుకోవచ్చు. కాలేయం సహా మొత్తం శరీరం ద్వారా సులభంగా ప్రాసెస్ చేయబడతాయి. ఆర్టిఫిషియల్ షుగర్ తీసుకోవడం కంటే నేచురల్ షుగర్ తీసుకోవడం చాలా మంచిది.

2. నేచురల్ స్వీటెనర్స్ మంచి ఎంపిక: తీపిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలనుకుంటే చక్కెరకు బదులు నేచురల్ స్వీటెనర్స్ వాడటం ఉత్తమం. తేనె, మాపుల్ సిరప్, స్టెవియా వంటి స్వీటెనర్లు మంచివి. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యం పాడవదు.

3. ఏం తినాలో ప్లాన్ చేసుకోవాలి: చక్కెర లేని ఆహారాలు తినడానికి ప్రయత్నించాలి. ముందుగా ఏం తినాలో ఓ ప్లాన్ వేసుకుని అందులో చక్కెర లేకుండా చూసుకోవాలి. చక్కెరకు బదులు పండ్లు తినడం చాలా మంచిది.

4. ఏం తింటున్నాం, ఎంత తింటున్నామో తెలుసుకోవాలి: ఏం తింటున్నామో, ఎంత తింటున్నామో తెలుసుకుని తినాలి. తినేటప్పుడు ఆలోచించాలి. దీని వల్ల షుగర్ ను తినకుండా కంట్రోల్ చేసుకోవడంతో పాటు ఎక్కువగా తినకుండా నియంత్రించుకోవచ్చు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యలు వంటివి తినాలి.

5. ప్రాసెస్డ్ ఫుడ్ తినొద్దు: ప్రాసెస్డ్ ఫుడ్ తినకూడదని గట్టిగా అనుకోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారాల్లో ఆర్టిఫిషియల్ స్వీటెనర్లు వాడతారు. ఇవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచివి కావు.

6. చక్కెర పానీయాలు తాగొద్దు: చక్కెర పానీయాలు తాగొద్దు. కార్బొనేటెడ్ వాటర్ ను కూడా నియంత్రించుకోవాలి. కూల్ డ్రింక్స్ కంటే పండ్ల రసాలు, గ్రీన్ టీ, హెర్బల్ టీ, బాదం పాలు లాంటివి తాగడానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

# పాలు, పుచ్చకాయ కలిపి తాగకండి

మనలో చాలామంది ఆలోచించకుండా తినే కొన్ని ఫుడ్ కాంబినేషన్స్ ఉన్నాయి, ఇవి తర్వాత ఆరోగ్యానికి చాలా హాని చేస్తాయి. మనమందరం తప్పు రకమైన ఆహార కలయికలను తినడం మరియు వాటి దుష్ప్రభావాలతో సంబంధం లేకుండా ఏదైనా తినడం తప్పు. ఇటువంటి ఆహార కలయికలు సోడా మరియు పిజ్జా, వైన్ మరియు డెజర్ట్, వైట్ బ్రెడ్ మరియు జామ్ మొదలైనవి. అత్యంత సాధారణ ప్రమాదకరమైన ఆహార కలయిక సిట్రస్ పండ్లతో పాలు తీసుకోవడం. అయితే ఈ రోజు మేము మీకు అస్వస్థతకు గురి చేసే అలాంటి ఫుడ్ కాంబినేషన్ అంటే పాలు మరియు పుచ్చకాయ గురించి చెబుతున్నాము.

పుచ్చకాయ మరియు పాలు సాధారణంగా మానేయాలి ఎందుకంటే అవి కడుపు సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయి. చాలా మంది వేసవిలో ఈ కలయికను తాగుతారు, ఇందులో పాలు, పుచ్చకాయ మరియు రూహ్ అఫ్జా కలుపుతారు. ఈ పానీయం రుచి పూర్తిగా అద్భుతమైనది అయినప్పటికీ, ఇది దీర్ఘకాలంలో కడుపు నొప్పి మరియు అసౌకర్యం వంటి సమస్యలకు దారితీస్తుంది.

ఆయుర్వేదం ఏమి చెబుతుంది పాలు పోషకాలతో నిండి ఉంటాయి మరియు పుచ్చకాయ ఆరోగ్యకరమైన పండ్లలో ఒకటి, కానీ అవి చాలా విరుద్ధంగా ఉంటాయి. పుచ్చకాయ పుల్లని రుచిని కలిగి ఉంటుంది, అయితే పాలు తీపి రుచిని కలిగి ఉంటాయి. ఫలితంగా, వాటిని కలపడం వల్ల జీర్ణ సమస్యలు మరియు విషపూరితం ఏర్పడతాయి. అందుకే పుచ్చకాయ తిన్నాక పాలు తాగకపోవడమే మంచిది. ఆయుర్వేదం ప్రకారం, పాలు ఒక భేదిమందుగా పనిచేస్తాయి మరియు పుచ్చకాయలో మూత్రవిసర్జన లక్షణాలు ఉంటాయి - ఫలితంగా రెండు వ్యతిరేక స్వభావం గల ఆహారాల మధ్య వైరుధ్యం ఏర్పడుతుంది.

పాలు మరియు పుచ్చకాయ ఎందుకు తీసుకోకూడదు? పుచ్చకాయ అనేది విటమిన్-రిచ్ ఫ్రూట్, ఇది మానవ శరీరం ద్వారా సులభంగా జీర్ణమయ్యే సాధారణ చక్కెరలను కలిగి ఉంటుంది. పుచ్చకాయ ముఖ్యంగా ఆమ్ల పండు కానప్పటికీ, ఇందులో సిట్రులిన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. పుచ్చకాయలో కనిపించే సిట్రులిన్ మొత్తం పనితీరును మెరుగుపరుస్తుందని నమ్ముతారు. పాలు అధిక కొవ్వు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం. మీరు పుచ్చకాయ తింటే మరియు పాలు ఒకే సమయంలో తాగితే, పుచ్చకాయలోని ఆమ్లాలు పాలలోని ప్రోటీన్లలో కరిగి, పాలను విచ్ఛిన్నం చేస్తాయి, బహుశా పులియబెట్టవచ్చు. దీని వల్ల పొట్టకు సంబంధించిన అనేక సమస్యలు వస్తాయి.

గ్యాస్ సమస్య ప్రతి శరీరం ఒక్కో విధంగా స్పందిస్తున్నప్పటికీ, పుచ్చకాయ మరియు పాలు కలిపి తీసుకున్న తర్వాత కూడా గ్యాస్ సంబంధిత సమస్యలు ఉండవచ్చు. పుచ్చకాయ విటమిన్లు ఎ మరియు సి, పొటాషియం, మెగ్నీషియంతో కూడిన చాలా ఆరోగ్యకరమైన పండు. ఇది సులభంగా జీర్ణమయ్యే సాధారణ చక్కెరను కలిగి



ఉంటుంది మరియు 96% నీటితో తయారవుతుంది, అందుకే ఇది మీ కడుపులో ఎక్కువసేపు ఉండదు.

పుచ్చకాయ మరియు పాలు విడివిడిగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు పుచ్చకాయ మరియు పాలు, ఇంతకు ముందు చెప్పినట్లుగా, రెండూ విడివిడిగా తీసుకుంటే చాలా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు. పుచ్చకాయ విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మరియు సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం యొక్క మంచి మూలం. అథ్లెట్లు వారి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడే సామర్థ్యం కోసం సిట్రుల్లైన్ క్రీడా ప్రపంచంలో ప్రసిద్ధి చెందింది. ఫలితంగా, మీరు మీ బలం మరియు కండర ద్రవ్యరాశిని పెంచడానికి ముక్కలు చేసిన పుచ్చకాయను తినవచ్చు. వేసవిలో పుచ్చకాయ జ్యూస్ గ్రేట్ డిటాక్స్ డ్రింక్.



# పెరుగు కమ్మగా, తీయగా,గట్టిగా రావాలంటే ఇలా చేయండి

మనదేశంలో ఉన్న చాలామందికి పెరుగు శ్రమలేకుండా తయారుచెయ్యగలిగే పదార్థం. పెరుగు ఒక మంచి ఆహార పదార్థం. మరిగించిన పాల లో గోరువెచ్చగా ఉండగా మజ్జిగ చుక్కలను వేస్తే పాలు గట్టిగా తోడుకొంటాయి. దీనినే పెరుగు అంటారు. పెరుగు నుంచి వెన్న, నెయ్యి, మీగడ లను తీస్తారు. పాలలో తోడు తక్కువ వేస్తే పెరుగు తియ్యగా ఉంటుంది. తోడు ఎక్కువైతే పెరుగు పుల్లగా ఉంటుంది. పెరుగు ఎలాంటి వాత వ్యాధినయినా తగ్గిస్తుంది. ఇది బరువును పెంచుతుంది.. శరీరానికి పుష్టిని కలిగిస్తుంది. ఆహారం మీద ఇష్టం లేని వాళ్ళకి పెరుగు మంచిదని ఆయుర్వేదం చెబుతుంది.

అయితే, పెరుగు తోడు చేయడానికి మీకు పుల్లని లేనప్పుడు సమస్య తలెత్తుతుంది. కానీ చింతించాల్సిన పని లేదు, ఎందుకంటే మీరు పుల్లని లేకుండా కూడా ఇంట్లో పెరుగు చేయవచ్చు. ఈ రోజు మేము మీకు అలాంటి కొన్ని ట్రిక్స్ చెబుతాము, వాటి సహాయంతో మీరు పుల్లని లేకుండా కూడా పెరుగును తోడు చేయవచ్చు.

**పచ్చి మిరపకాయలతో చేసిన పెరుగు**

ముందుగా పాలను కొద్దిగా వేడి చేయాలి. తర్వాత ఈ గోరువెచ్చని పాలను ఒక గిన్నెలో వేయాలి. ఇప్పుడు వేడి పాలలో రెండు పచ్చిమిర్చి వేయాలి. అయితే మిరపకాయలో కాడ తప్పక ఉంటుందని గుర్తుంచుకోండి. మిర్చి పూర్తిగా పాలలో ముంచాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, పాలను 6 గంటలపాటు వెచ్చని ప్రదేశంలో ఉంచండి. మీ పెరుగు పెరుగు లేకుండా తోడు అవుతుంది.

**నిమ్మతో పెరుగు..**

నిమ్మకాయతో పెరుగు చేయడానికి మీకు గోరువెచ్చని పాలు కూడా అవసరం. మీరు 2 టీస్పూన్ల నిమ్మరసం పిండాలి. గోరువెచ్చని పాలలో వేయాలి. తర్వాత పాలను 6 నుంచి 7 గంటలు మూతపెట్టి గోరువెచ్చని ప్రదేశంలో ఉంచండి. ఇలా చేయడం వల్ల పెరుగు గట్టిపడుతుంది.

**వెండి నాణెం లేదా వెండి ఉంగరం**

గోరువెచ్చని పాలలో వెండి నాణెం లేదా వెండి ఉంగరాన్ని ఉంచండి(శుభ్రం చేసిన వెండి). ఆ తర్వాత పాలను 8 గంటల పాటు వెచ్చని ప్రదేశంలో ఉంచండి. పెరుగును తోడు చేయడానికి ఇది సులభమైన మార్గం.

**ఎర్ర మిరపకాయలతో పెరుగు**

పచ్చిమిర్చి మాత్రమే కాదు, పెరుగును కూడా ఎర్ర మిరపకాయలతో సులభంగా తోడు చేయవచ్చు. మీ ఇంట్లో పచ్చిమిర్చి, ఎర్ర మిరపకాయలు లేకుంటే పులుపు లేకుండా పెరుగును సులభంగా తోడు చేసుకోవచ్చు. ఎర్ర మిరపకాయలతో పెరుగు చేయడానికి, మీకు ఎండు మిరపకాయలు అవసరం. ఎర్ర మిరపకాయలను గోరువెచ్చని పాలలో 7 నుండి 8 గంటలు నానబెట్టి, శుభ్రమైన, వెచ్చని ప్రదేశంలో ఉంచండి. ఇలా చేయడం వల్ల పెరుగు గట్టిపడుతుంది.

# వేసవిలో ఈ పండు దివ్యౌషధం..!



రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు దీనిని తింటే, ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఈ పండులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల, ఇది మనల్ని వ్యాధుల నుండి కాపాడుతుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఎండ వేడిమి రోజురోజుకూ పెరుగుతోంది. శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి సీజనల్‌గా వచ్చే పండ్లు, కూరగాయలు తినడం చాలా అవసరం. వేసవిలో ఎక్కువగా మామిడి పండ్లు, పుచ్చకాయ ఎక్కువగా కనిపిస్తాయి. పుచ్చకాయ శరీరానికి ఎక్కువ నీటిని అందించడం ద్వారా శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడతాయి. వేసవిలో లభించే మరో పండు తాటి ముంజలు. ఇది దక్షిణ భారతదేశంలో కనిపించే ప్రసిద్ధ పండు. దీనిని ఐస్ యాపిల్ అని కూడా అంటారు. ఈ వేసవిలో ఎక్కడ చూసినా తాటి ముంజలు విరివిగా అమ్మడం చూస్తుంటాం. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచి, శరీరాన్ని చల్లగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ఇందులో విటమిన్ బి, ఐరన్, జింక్, పొటాషియం, ఫాస్పరస్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరానికి ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. తక్కువ కేలరీలు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు సి, ఎ, ఇ మరియు కె కూడా ఉంటాయి. అంతే కాకుండా ఇందులో ఐరన్, పొటాషియం, జింక్ మరియు ఫాస్పరస్ వంటి ఖనిజాలు కూడా ఉన్నాయి.

**మధుమేహం సమస్యను దూరం చేస్తుంది:** వేసవిలో డీహైడ్రేషన్ సర్వసాధారణం. శరీరంలో డీహైడ్రేషన్ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అటువంటి పరిస్థితిలో అల్పాహారంగా కూడా తినడం మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. హైడ్రేట్ చేస్తుంది. ఇది సహజంగా డీహైడ్రేషన్‌తో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పండును తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**బరువు తగ్గటానికి:** వేసవిలో ముంజలు తింటే బరువు సులభంగా తగ్గుతారు. ముంజల్లో క్యాలరీలు తక్కువగానూ, నీటిశాతం ఎక్కువగానూ ఉంటాయి. కాబట్టి వీటిని తింటే ఎక్కువసేపు ఆకలి వేయదు. ఈ పండులోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది జీవక్రియను కూడా సక్రమంగా నిర్వహించేలా చేస్తుంది. కాబట్టి బరువు తగ్గాలని ప్రయత్నించే వారు వేసవిలో ఈ పండును ఎక్కువగా తీసుకోవాలి.

## దివ్యాంగులకు వర్తించే అన్ని పథకాలను భవిష్యత్తులో ఒక్క యు.డి.ఐ.డి. కార్డ్ ద్వారా పొందవచ్చు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని దివ్యాంగులు అందరూ యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డ్ (యు.డి.ఐ.డి)ను www.swavlamban.card.gov.in అనే వెబ్సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకుని పొందవచ్చని జాయింట్ కలెక్టర్ కె.ఎ.విశ్వనాథం జరిగిన యు.డి.ఐ.డి. అవగాహన సదస్సులో పేర్కొన్నారు. దివ్యాంగులు వారి యొక్క గుర్తింపును చూపించడానికి అన్ని రకముల (ఆధార్, సదరం సర్టిఫికేట్స్ మొదలగు) కార్డులు తీసుకుని వెళ్లుటకు బదులుగా ఒక్క యు.డి.ఐ.డి. కార్డును ఉపయోగించవచ్చు. ఈ కార్డ్ భారతదేశం అంతటా గుర్తించబడతుందని, దివ్యాంగులకు వర్తించే అన్ని పథకాలను భవిష్యత్తులో ఒక్క యు.డి.ఐ.డి. కార్డ్ ద్వారా పొందవచ్చని మరియు డిజి లాకర్ సౌకర్యంతో అనుసంధానం చేయబడింది. కావడం వలన వారు వారి యొక్క ధృవపత్రాలు భద్రపచుకోవచ్చని తెలిపారు. అందువలన ప్రతీ దివ్యాంగులు వార్డ్/గ్రామ సచివాలయం ద్వారా గానీ, మీసేవ సెంటర్ ద్వారా గానీ, వ్యక్తిగతంగా గానీ పైన పేర్కొన్న వెబ్సైట్‌లో తమ వివరాలునమోదు చేసి యు.డి.ఐ.డి. గుర్తింపు కార్డు పొందాలని సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్, విభిన్నప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విశాఖపట్నం వారు రూపొందించిన కార్డుల అవగాహన కల్పించే పోస్టర్లు, బ్యానర్లు, పాంప్‌లెట్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జె.మాధవి, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విశాఖపట్నం బి.రమేష్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఎల్‌డిఓ పూర్ణిమ దేవి, డా. ఎన్.ఆర్.సమత, ఎం.అబ్దుల్ ఆషా, ఐ.ఇ. కో-ఆర్డినేటర్, ఎస్.ఎస్.ఎ. విశాఖపట్నం, ఎస్.కె.సలీమా, ఐఇఆర్‌పి, ఎస్ఎస్ఎ డా. ఎ.వాసుదేవరావు, కేజీహెచ్, జి.సునీత, కేజీహెచ్ విశాఖపట్నం, వారు మరియు వివిధ ఎన్‌జీఓ ఆర్గనైజేషన్స్, అసోసియేషన్స్‌లకు సంబంధించిన వారు పాల్గొనడం జరిగింది.

# సేవలు విస్తరించాం



**విజయనగరం:** గతంలో చిన్నపాటి సమస్య పరిష్కారం కోసం కూడా మండల కేంద్రానికి లేదా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, మధ్య వర్తులను ఆశ్రయించాల్సి వచ్చేదని సచివాలయ వ్యవస్థ రాకతో అలాంటి పరిస్థితి తొలగిపోయిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సరికొత్త విధానాలతో క్షేత్ర స్థాయిలోనే అన్ని రకాల సేవలను అందిస్తూ ప్రజల కష్టాలను తగ్గించామని ఇదంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దార్శనికతకు నిదర్శనమని ఉద్ఘాటించారు. పేద ప్రజల సంక్షేమమే అంతిమ లక్ష్యంగా సాగుతున్న సుపరిపాలనలో ప్రజల వద్దకే వచ్చి సంక్షేమ పథకాలపై, అభివృద్ధి పనులపై ధైర్యంగా ఆరా తీయగలుతున్నామని, అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో కూడిన పాలనా విధానాలతోనే ఇదంతా సాధ్యమయ్యిందని అన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో సుమారు కోటి రూపాయిలతో నిర్మించిన వివిధ ప్రభుత్వ భవనాలను మంగళవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అందులో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పీహెచ్‌సీ మీటింగ్ హాలు, ప్రాథమిక సహకార పరపతి సంఘ భవనాలు ఉన్నాయి. ఈ క్రమంలో గాంధీజి, మదర్ థెరీసా, అంబేద్కర్, రాజ శేఖర్ రెడ్డి విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రారంభోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రాంగణంలో ప్రత్యేక సభ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల గురించి తీసుకున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. సగటు పౌరుడు గర్వించేలా.. మనసు నిండుగా సంతృప్తి చెందేలా సంక్షేమ పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. మధ్య వర్తిత్వం లేని పూర్తి స్థాయి పాదర్శకమైన విధానాలతో ముందుకు వెళ్తున్నామని గుర్తు చేశారు. పేద ప్రజల అభీష్టం మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ విధానం అని మంత్రి పేర్కొన్నారు. ఏటా రూ.33 వేల కోట్లు విద్యా రంగానికి కేటాయిస్తున్నామని గుర్తు చేశారు. సుమారు వెయ్యి పాఠశాలలో సెంట్రల్ సిలబస్ ను కూడా ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. సేవలను విస్తరించాలనే దృక్పథంతో సచివాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తద్వారా స్థానికంగానే అన్ని రకాల సేవలూ అందిస్తున్నామని, దేశంలోనే ఆదర్శమైన పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బందిని, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందిని వేదిక వద్దకు పిలిచి ప్రజల సమక్షంలోనే వారిద్వారా అందుతున్న సేవలపై మంత్రి ఆరా తీశారు.

**కర్లాం ప్రజలకు మంత్రి కితాబు... సమస్యల పరిష్కారానికి హామీ**

కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసు స్థానిక పరిస్థితుల గురించి మంత్రికి వివరించారు. వివాదాలు, గొడవలు పెద్దగా జరగవని చెప్పగా మంత్రి కలగజేసుకొని కర్లాం వాళ్లు క్రమ శిక్షణ కలిగి ఉంటారని మాట వింటారని పేర్కొన్నారు. దీంతో ఒక్కసారిగా ప్రజలంతా చప్పట్లు కొట్టి తమ కృతజ్ఞతను తెలుపుకున్నారు. మంత్రి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్మశాన వాటికి ఏర్పాటుకు అదనపు స్థలం కావాలని, మెట్టుపల్లి నుంచి కర్లాంకు అనుసంధానం చేస్తూ మరొక రహదారి కావాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా స్పందించిన మంత్రి వారంలోగా మీరు కోరిన వాటికి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. స్థానిక తహశీల్దార్, ఇతర అధికారులను పిలిచి సంబంధిత చర్యలు తీసుకోవాలని సూచించారు.

**హామీలు 100 శాతం నెరవేర్చాం : ఎంపీ**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేర్చామని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ గుర్తు చేశారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతతో పేదలకు, మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశామని, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామాల్లో వైద్యసేవలను విస్తృతం చేయగలిగామన్నారు. కర్లాం గ్రామానికి వివిధ పథకాల రూపంలో సంవత్సరానికి రూ.4 కోట్ల మేర ప్రయోజనం కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు.

**సేవల విస్తృతమే ప్రభుత్వ ధ్యేయం : కలెక్టర్**

సేవలను విస్తృతం చేయటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ పేర్కొన్నారు. మౌలిక వసతులను కల్పించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని, నాడు - నేడు ద్వారా విద్య, వైద్య రంగంలో సదుపాయాలు కల్పించామని గుర్తు చేశారు. సచివాలయాల ద్వారా క్షేత్ర స్థాయిలోనే అన్ని రకాల సేవలు అందిస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గోదాం నిర్మించేందుకు గాను ఎకరా స్థలాన్ని ప్రభుత్వానికి అందించిన దాతలు చిట్టి పెద్దప్పలస్వామి, బంగారు నర్సింహులు, బద్నాన జగ్గునాయుడు, చిమిటి పెంటయ్య కుటుంబ సభ్యులను మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ తదితరులు దుశ్శాలువాలతో సత్కరించారు.


కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ చినరాము నాయుడు, స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి, ఎంపీపీ అనంతరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రం లో రామానుజాచార్యులకు విశేష పూజలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రామానుజాచార్యుల తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష పంచామృత తిరుమంజనం గావించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ అచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా రామానుజాచార్యులకు ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను మరింత ముందుకు తీసే కెళ్ళిందుకు సచివాలయ కార్యదర్శిలే కీలకమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

మంగళవారం ఆమె ఆరవ జోన్ 77 వ వార్డు పరిధిలోని అప్పికొండ లోని నిమ్మిదొడ్డి సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కార్యదర్శుల మూమెంట్ రిజిస్టర్, హాజరు, డైరీ లను పరిశీలించారు. కార్యదర్శులు అందరూ నిబద్ధతుగా పనిచేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారి ముంగట అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్పందనలో వచ్చిన ఆర్జీలను కాలయాపన చేయకుండా నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని కార్యదర్శులకు సూచించారు. వార్డ్ కార్పొరేటర్ తో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు.

## ఈనెల 11న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా కసింకోట మండలం కన్నూరు పాలెం గ్రామంలో శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన ఆలయం వచ్చే నెల 11వ తేదీన ప్రారంభం అవుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ ఆయన స్వగృహంలో నూతనంగా నిర్మించిన ఆలయ ప్రారంభోత్సవం పాంప్లెట్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు. ముద్దుర్తి గంగారామ్, అనకాపల్లి విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, కన్నూరు పాలెం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొమ్మోజి ప్రసాద్, దేవాలయం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ వెదురువాడ సన్యాసి ఆచారి, కార్యదర్శి శైలపు ఈశ్వరరావు, కోశాధికారి పెద్దపాటి సూర్య ప్రకాష్ రావు, ఆలయ స్థలదాత శైలపు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## మే 28వ తేదీన అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలునిర్వహించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం పార్లమెంట్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మే 28వ తేదీన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జిల్లాలో అన్ని గ్రామాల్లో నిర్వహించాలని సమావేశం తీర్మానించిందని తెలియజేశారు. జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలపై ప్రతివారం అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు ముందుంచి పరిష్కరించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, అలాగే జిల్లాలో ఉన్న చక్కెర కర్మాగారాలు వైసిపి ఇచ్చిన హామీ మేరకు ఆధునీకరణ చేయకపోతే ఆందోళన చేయడానికి, చెరుకు రైతులకు బకాయిలు, ఉద్యోగులు జీతాలు, కార్మికులకు జీతాలు, చెల్లించే వరకు తెలుగుదేశం అండగా ఉంటుందని, మే నెలలో మహానాడుకు ముందుగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మినీ మహానాడు నియోజవర్గ ఇన్చార్జిలతో మాట్లాడి తేదీలు ప్రకటించడం జరుగుతుందని, ప్రతి మండలంలో ఇంటింటి సర్వే చేసి లబ్ధిదారుల సంఖ్య నిర్ధారణ చేయాలని, రాలేని వారికోసం తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని వైసిపి మోసాలు బహిర్గతం చేస్తామని, 15 రోజులకు ఒకసారి అనుబంధ సంస్థల కమిటీలతో సమావేశాలు, ప్రతి నెల పార్లమెంట్ కమిటీ సమావేశం, పార్టీ కార్యక్రమాలు విస్తృత ప్రచారం చేయడానికి ప్రతి మండలంలో కార్యకర్తలను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని నాగ జగదీష్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుల కరక సత్యనారాయణ కూరందాసు నూకరాజు బోండా సన్నిదేవుడు చల్లా నానాజీ జిల్లా కార్యాలయ కార్యదర్శి ఏపీఎం సత్యనారాయణ జిల్లా అధికార ప్రతినిధి నక్కపల్లి రాఘవ గొల్లు రమణ కంద్రకోట చిరంజీవి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రమ శెట్టి వెంకటరమణ రాజాన సూర్య నాగేశ్వరరావు తుంపాల నాగేశ్వరరావు పళ్ళ తాతారావు సిదిరెడ్డి శ్రీనివాసరావు వియ్యపు అప్పారావు జిల్లా సెక్రటరీలు వంకా రమణ కొండూరు మరిడయ్య గడ్డం వరహారాజమల్లు ధనాల విష్ణు చౌదరి బోలిశెట్టి శ్రీనివాసరావు మల్ల గణేష్ కుప్పిలి జగన్ బోడి వెంకటరావు కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 33 లక్షల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వార్డులో తాగునీరు, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ మెరుగుకు మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మూడవ జోన్ 23వ వార్డు పరిధిలోని చైతన్య నగర్ కేఆర్ఎం కాలనీలలో రూ. 33 లక్షల వ్యయంతో తాగునీరు, భూగర్భ మురుగు నీటి పైపులైన్లు ఏర్పాటుకు తూర్పు నియోజక వర్గం సమన్వయ కర్త అక్రమాన్ని విజయ నిర్మల, వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయ సాయితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఇప్పటికే ఎంతో సుందర నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని రానున్న రోజుల్లో విశాఖ పరిపాలన రాజధాని అవబోతుందని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ విన్నపం మేరకు వార్డులో ఇప్పటికే చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రస్తుతం రూ. 33 లక్షలతో తాగునీరు భూగర్భ మురుగునీటి పైపులైన్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ఇంచార్జ్ గుడ్ల సత్య రెడ్డి, కార్యనిర్వహణ ఇంజనీర్ సుధాకర్, సహాయ ఇంజనీర్ రహీం,స్థానిక ప్రజలు వైయస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వానము

రంగసాయి
రి.నెం.625/2010 నాటక సంఘం

# రంగసాయి నాటక గ్రంథాలయం

భారతదేశ నాటకరంగ చరిత్రలో మొట్టమొదటి నాటక గ్రంథాలయం

## 11వ వార్షికోత్సవ వేడుకలు

తేది : 26-04-2023 బుధవారం ఉదయం 10 గంటలకు

వేదిక : రంగసాయి నాటక గ్రంథాలయం, టి.ఎస్.ఆర్. కాంప్లెక్స్, విశాఖపట్నం.

నాటక రచయితలకు
"ఆత్మీయ సత్కారాలు"
శ్రీ కొరిటాల ప్రభాకరరావు
శ్రీ పి.టి. మాధవ్
శ్రీ దండు నాగేశ్వరరావు
శ్రీ విశ్వనాథ గణపతిరావు
శ్రీ రావి నాగేశ్వరరావు

సాంస్కృతిక కార్యక్రమాలు
శ్రీ పి. శివప్రసాద్ పర్యవేక్షణలో
కన్యాశుల్కం
(సాయంకాలమైంది... సీన్)
మాస్టర్ ఎమ్.బి. హేమంత్ మరియు నవనీత్

నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం
యస్. చిన్న రెడ్డి బృందంచే
ఆలూ లేదు.. చూలు లేదు...
(హాస్య ప్రహసనం)

ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, కళాకారులు పాల్గొందురు.

కార్యక్రమ రథసారధి :
యన్. యన్. ఆర్.

నిర్వహణ :
బాదంగీర్ సాయి
వ్యవస్థాపక అధ్యక్షులు
రంగసాయి నాటక సంఘం
9440 458 458



# అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని ఉపాధ్యాయుల ర్యాలీ



అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. మన్యంలోని 15 మండలాల నుంచి సుమారు 1,500 మందికి పైగా ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమానికి తరలివచ్చారు. ఈసారి సీపీఎస్ రద్దుకో.. పీఆర్సీ, డీఏల బకాయిలకో వారు రోడ్డెక్కలేదు.. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను అన్యాయంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఉద్యోగులు ఆందోళనలకు పిలుపునిస్తేనే ప్రభుత్వం అరెస్టులు, బైండోవర్ కేసులు నమోదు చేసి, భయభ్రాంతులకు గురిచేస్తున్న తరుణంలో అలాంటివాటికి వెరవకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులు రోడ్డెక్కారు. చలో విజయవాడ తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. వీరఘట్టం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించిన పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ ఎనిమిదో తరగతి విద్యార్థినులకు గణిత పుస్తకాలు పంపిణీ చేయలేదనే కారణంతో డీఈవో రమణ, ఎంఈవో కృష్ణమూర్తి, సహాయ జీసీడీవో రోజా రమణి, పాఠశాల ప్రత్యేకాధికారిణి రోహిణిని సెస్పెండ్ చేయడంపై ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రవీణ్ ప్రకాశ్ తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేశారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ప్రవీణ్ ప్రకాశ్ తీరుకు నిరసనగా గాంధీ చిత్రాలు చేతబట్టుకుని నినాదాలు చేశారు. పుస్తకాలు ఇవ్వాల్సిన బాధ్యత ఎవరిది.. తప్పు ఎక్కడ జరిగిందో.. లోపం ఎక్కడుందో తెలుసుకోకుండా సస్పెన్షన్లు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

పాఠశాలల సందర్శన పేరుతో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ప్రవీణ్ ప్రకాశ్ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెల్లడించారు. ఇప్పటికీ 30 శాతం పాఠ్య పుస్తకాలు సరఫరా కాలేదని, ఆ లోపాన్ని ఉపాధ్యాయులపైకి నెట్టి అక్రమంగా సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జగనన్న కానుకలో నాణ్యత డొల్ల స్పష్టంగా కనిపిస్తోందని నాయకులు ఆరోపించారు. పిల్లలకు ఇచ్చే బ్యాగుల ధర ఎక్కువగా చూపిస్తున్నారని, పైగా అవి మూణ్నాళ్లకే చిరిగిపోయి పాడవుతున్నాయని చెప్పారు. బూట్లు వేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. దీనికి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బాధ్యత వహించకుండా, ఉపాధ్యాయులు, జిల్లా అధికారులను ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు. కేంద్రం ఆదేశాలంటూ 3, 4, 5 తరగతులను విలీనం చేసి విద్యావ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు అంత తొందరగా అమలు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

**కష్టాలపై పోరాడతాం- ఉపాధ్యాయ సంఘాలు**

పార్వతీపురం మన్యం జిల్లాలో అధికారులపై చర్యలు తీసుకుంటే ఉపాధ్యాయులు ఎందుకు ఆందోళన చేస్తున్నారని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారని, విద్యా వ్యవస్థలో ఎవరికి కష్టం వచ్చినా అందరం ఐక్యంగా పోరాడతామని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తవిటినాయుడు, మురళీమోహనరావు, ఎ.సూర్యనారాయణ, టి.రమేష్, కె.విజయ్, ఎస్.బాలకృష్ణారావు, ఎస్.సింహాచలం, శ్రీనివాసరావు స్పష్టంచేశారు. విధానాలు సరిగా లేకపోతే పోరాటం చేస్తూ, బాధితులకు అండగా నిలుస్తామన్నారు. సస్పెన్షన్లను రెండురోజుల్లో ఎత్తివేయకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. ఆందోళనకు ఏపీ ఎన్జీవో సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని సంఘం నాయకుడు జీవీఆర్ఎస్ కిశోర్ ప్రకటించారు.

**దిగొచ్చిన ప్రభుత్వం**

ఉపాధ్యాయుల ఆందోళనతో ప్రభుత్వం దిగొచ్చింది. ముందస్తు ప్రకటనలు లేకుండా ఒక్కసారి ఉపాధ్యాయులు తరలివచ్చి, భారీ ర్యాలీ నిర్వహించడంతో ప్రభుత్వం ఆలోచనలో పడింది. ఉపాధ్యాయుల ఆందోళన నిర్వహణపై సీఎం జగన్ నేరుగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో ఫోన్లో మాట్లాడారు. ఆ వెంటనే ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలెక్టర్ చర్చలు జరిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందని పరిస్థితిపై రెండురోజుల్లో తానే స్వయంగా విచారణ నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని నాయకులకు హామీ ఇచ్చారు. జిల్లాలోని పరిణామాలపై తనతో ముఖ్యమంత్రి మాట్లాడారని నిశాంత్‌కుమార్ చెప్పారు. ఉపాధ్యాయుల సేవలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052



SREE VIJAYA REAL ESTATES
is promoted by experienced team of professionals having Successfully finished a number of Real Estate ventures for a decade.






తిరుపతిలో మీకోసం ఒక అందమైన ఉద్యానవనంలో

ప్రశాంతమైన నివాసం.

తిరుపతి బస్ కాంప్లెక్స్ నుంచి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో 14 ఎకరాల సువిశాల ఉద్యానవన ప్రాంగణంలో అన్ని విధముల వసతి సౌకర్యాలతో కేవలం 35 లక్షల రూపాయలకే ( ప్రతీ రూమ్‌లోను 1.5 టన్ ఏసీ, డబుల్ కాట్ మంచం మరియు పరుపు, హాలులో సోఫా, సెంటర్ టేబుల్, కిచెన్‌లో గ్యాస్ మరియు వంట పాత్రలు, బాత్‌రూమ్‌లలో గీజర్ వంటి సౌకర్యాలు, క్లబ్ హౌస్, పూర్తి సెక్యూరిటీ, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, మల్టీ పర్పస్ హాల్, సీసీ కెమేరా పర్యవేక్షణ, ఇంటర్ కామ్, ఇండోర్ గేమ్స్, రక్షిత మంచినీరు, నడక దారి, అన్ని రకముల రవాణా సౌకర్యాలు) పూర్తిగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దబడిన డబుల్ బెడ్‌రూమ్ రిసార్ట్‌ను వెంటనే సొంతం చేసుకోండి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతితో శరవేగంతో నిర్మితమవుతున్న ప్రశాంతి నగర్‌లో ఒక అందమైన, ఆధునికమైన నివాసం లేదా రిసార్ట్‌ను కొనడం ద్వారా మీరు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆధ్యాత్మికమైన, ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని పొందవచ్చు.

విశాఖ నగరంలో విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక తిరుపతిలోని ఈ ప్రాజెక్టుకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

9393949345 లేదా 8247526179

ఇప్పటి వరకు 40 యూనిట్లతో ఒక బ్లాక్ నిర్మాణం పూర్తికాగా రెండవ బ్లాక్ నిర్మాణ దశలో ఉంది.

Sree infra & శ్రీ విజయ రియల్ఎస్టేట్స్

# 24B/10/35, Panuganti vari st, RR pet, Eluru. W.G.dist.

Contact :

Note : This Brochure is purely conceptual and not a legal offering


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488